నీలగిరి వార్త

neelagirivartha@gmail.com

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

మన కోసం మన వార్త

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 14 ఆదివారం జూన్ 2026 సంపుటి : 15 సంచిక :361 పేజీలు 10 వెల : 5/-

పాస్ పోర్ట్ సేవల్లో తెలంగాణ పోలీస్ భేష్

19న ఢిల్లీలో జైశంకర్ చేతుల మీదుగా అవార్డు

హైదరాబాద్,జూన్13నీలగిరి వార్త

పాస్‌పోర్ట్ సేవల్లో తెలంగాణ పోలీ సులకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది.

అన్నలా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు

దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల పట్ల తన నిబద్ధతను చాటుకుంటూ, ఆడపడుచులకు పుట్టింటి సారే రూపంలో 'ఇందిరమ్మ శక్తి' చీరలను అందిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని మహిళలకు అన్నగా అండగా నిలుస్తున్నారని మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు కొనియాడారు.?శనివారం జరిగిన కార్యక్రమంలో భాగంగా, 20వ వార్డులోని మహిళలకు 'ఇందిరమ్మ శక్తి' చీరలను పంపిణీ చేశారు. ఇప్పటికే మెజారిటీ మహిళలకు చీరలు అందజేయగా, మిగిలిన వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఆర్పీ మంజులతో కలిసి ఆమె ఈ పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించారు.

?ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ...మహిళా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించిన ఈ చీరలు ఆడపడుచుల సంక్షేమానికి ప్రభుత్వ ప్రాధాన్యతను తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు.

రైతు వేదిక సమీపంలోని మలుపు వద్ద ప్రమాదకరంగా పెరిగిన ముళ్ళపొదలు

తక్షణమే తొలగించాలని ప్రజల విన్నపం

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణ పరిధిలోని డబుల్ బెడ్రూమ్ కాలనీ, రైతు వేదిక సమీపంలో గల మలుపు వద్ద రోడ్డు పక్కన భారీగా పెరిగిన ముళ్ళపొదలు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నాయి. ఈ మలుపు వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక, నిత్యం ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

?ప్రధానంగా మలుపు తిరిగే సమయంలో రోడ్డుపైకి విస్తరించిన ముళ్ళచెట్ల కారణంగా అవతలి వైపు నుండి వచ్చే వాహనాలు కనిపించడం లేదు. దీనివల్ల ద్విచక్ర వాహనదారులు, పాదచారులు అదుపుతప్పి పడిపోవడమే కాకుండా, పెద్ద ఎత్తున ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.?ఈ సమస్యపై సంబంధిత మున్సిపల్ అధికారులు మరియు రహదారుల శాఖ అధికారులు తక్షణమే స్పందించి, ఆ ప్రాంతంలో పెరిగిన ముళ్ళపొదలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, ఎటువంటి ప్రాణనష్టం జరగకముందే అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులు రజనీకాంత్, శ్రీనివాస్‌లకు సన్మానం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ప్రింట్ మీడియా జిల్లా అధ్యక్షుడిగా రజనీకాంత్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్ ఎన్నికైన సందర్భంగా కామారెడ్డిలో విలేకరులు వారికి సన్మానం చేశారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో, పలువురు విలేకరులు నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఐలేని రాజు, రాజ్ కుమార్, సాయిబాబా, శివకుమార్, శ్రీనివాస్, సంజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.నూతన అధ్యక్షులను పూలమాలలు, శాలువాలతో సత్కరించి, వారి ఎన్నిక పట్ల తమ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఏ యూనియన్‌కు చెందినవారైనా జర్నలిస్టులందరూ ఒకటేనని, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు వారి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తానని రజనీకాంత్ తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన రజనీకాంత్, శ్రీనివాస్‌లు తమపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, జర్నలిస్టుల అభ్యున్నతికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ముగిసింది.

ప్రిజం కంపెనీ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు

నల్లగొండలో స్టేట్ సిట్రస్ సెమినార్ ఏర్పాటు

ప్రిజం కంపెనీ వారి బత్తాయిలో స్పెషల్ ప్రోడక్ట్ స్టార్ట్

సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

దేవరకొండ నీలగిరి వార్త

బత్తాయి మొక్కలపై రైతు అవగాహన సదస్సుని నల్గొండ జిల్లాలో స్టేట్ సిట్రస్ సెమినార్ 2026 ను పరస్పర సహాయక సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిజం క్రాప్ సైన్స్ లిమిటెడ్ కంపెనీ వారు పాల్గొని స్టాల్స్ ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రిసన్ కంపెనీ ప్రొడక్ట్స్ గురించి జోనల్ మేనేజర్ అయిన దుర్గ ప్రసాద్ గారూ మాట్లాడుతూ బత్తాయి పంటపై ముఖ్యంగా వచ్చే మంగు,నల్లి,తెగులపై రైతులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా మంగుకు సంబంధించి ప్రిజం కంపెనీ వారి స్టార్ట్ అనే ప్రోడక్ట్ పిచికారి చేయడం వల్ల బత్తాయి పై వచ్చే మంగు,నల్లి తామర వంటి వాటిని సమర్థవంతంగా నివారించుకోవచ్చు అని వారు రైతులకు అవగాహన కల్పించారు. స్టార్ట్ అనే ప్రోడక్ట్ మంగుని ఎక్కువగా రోజులు ఆపడమే కాకుండా సమర్థవంతమైన నాణ్యమైన, దిగుబడిని అందిస్తుందని తెలిపారు. అలాగే ప్రిజం కంపెనీలో అన్ని రకాల పంటలకు అన్ని రకాల మందులు, న్యూట్రన్స్ అందిస్తున్నామని అలాగే ఆర్గానిక్ డిఏపి,ఆర్గానిక్ పోటాష్ వంటి ఆర్గానిక్ ప్రొడక్ట్స్ అందిస్తున్నామని రైతులు ప్రిజం ఉత్పత్తులను వాడి తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించాలని వారు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ దుర్గాప్రసాద్ అండ్ ఏరియా మేనేజర్ రాము, సేల్స్ ఎగ్జిక్యూటివ్ శంకర్, సేల్స్ ఆఫీసర్స్ అజయ్, శ్రీశైలం పాల్గొన్నారు.

మాదిగ విద్యార్థులు వర్గీకరణ ఫలాలు అందిపుచ్చుకోవాలి

చదువు చదివించి సాధించు గో టు విలేజ్ 40 రోజులకార్యక్రమం

పాతకోట్ల నాగరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ నడిగూడెం మండల ఇంచార్జ్

నడిగూడెం నీలగిరి వార్త ప్రతినిధి :

నడిగూడెం:మాదిగరిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు గో టు విలేజ్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కో ఇంచార్జ్ మొలుగూరి సైదులు మాదిగ, ఆధ్వర్యంలో నడిగూడెం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా, ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, అనుబంధ సంఘాల మండలసన్నాహక సమావేశం శనివారం నిర్వహించడం జరిగింది,ఈకార్యక్రమనికి అతిథులుగా నడిగూడెం మండల ఇన్చార్జి ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, పాల్గొని మాట్లాడుతూ,మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించుకున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను గ్రామాలలో వున్న మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు ఉపయోగించుకొని ఉద్యోగాలు సాధించేలా చైతన్య పరచడం కోసం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.జాతి ఆత్మగౌరవ పతాకమైన ఎమ్మార్పీఎస్ దిమ్మెలను ప్రతి గ్రామంలో నిర్మాణం చేసుకొనిజూలై 7న తేదీన జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామాలలో పెద్ద ఎత్తున పండగ వాతావరణం లో చేపట్టాలని అన్నారు. మే 25 నుండి జులై 5 వరకు కొనసాగే గో టు విలేజ్ 40 రోజుల కార్యక్రమం సందర్భంగా ప్రతి గ్రామాలలో జాతిని సంఘటితం చేస్తూ ప్రచారాలలో పాల్గొని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ జాతిని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు .ఈకార్యక్రమంలో వేణుగోపాలపురం గ్రామశాఖ అధ్యక్షులు సంపతి లక్ష్మీనారాయణ,శ్రీరంగావ్రరం గ్రామశాఖఅధ్యక్షులు కందుకూరి మధు,

రేణు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియాల శ్రీను, నరసింహారావు, పిచ్చయ్య, శ్రీకాంత్, శ్రీరాములు, గోపి, పాల్గొన్నారు..

వడ్డెరల చిరకాల స్వప్నం సాకారం

సంచార జాతులలో గుర్తింపునిస్తూ జీవో

కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు

దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్రంలో వడ్డెర సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సుదీర్ఘ పోరాటానికి వేదనకు నేడు ముగింపు పలికింది. వడ్డెరలను తిరిగి సంచార జాతులలో (డి ఎన్ టి) చేరుస్తూ, ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 10 చారిత్రాత్మకమైనదని, ఇది మా కుల చరిత్రలోనే ఒక సువర్ణాధ్యాయమని రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గుంజ రేణుక నారాయణ అభివర్ణించారు.

గత నిర్లక్ష్యం - నేటి భరోసా:

గత పది ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో వడ్డెర జాతి అణిచివేతకు, తీవ్ర నిర్లక్ష్యానికి గురైంది. మా ఆత్మగౌరవాన్ని కాపాడటంలో గత పాలకులు పూర్తిగా విఫలమయ్యారు. కానీ, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వడ్డెరలను గుర్తించి, వారి జీవితాల్లో వెలుగు నింపేందుకు తీసుకున్న ఈ నిర్ణయం నిజంగా అభినందనీయం.

వడ్డెరలను సంచార జాతులలో చేరుస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వడ్డెర ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు.

?వడ్డెరల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం చూపడంలో కీలక పాత్ర పోషించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, ఎంబీసీ చైర్మన్ జరుపేటి జైపాల్ కి హృదయపూర్వక ధన్యవాదాలు.?ఈ జీవో సాధనలో తెర వెనుక ఉండి, అహర్నిశలు శ్రమించిన పోరాట యోధులు

పల్లపు సమ్మయ్య కి ప్రత్యేక అభినందనలు.కాంగ్రెస్ ప్రభుత్వం మాకు కల్పించిన ఈ సముచిత స్థానం, మా కులస్తులందరిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ జీవో అమలు ద్వారా వడ్డెర సామాజిక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, మా అభివృద్ధికి కట్టుబడి ఉన్న ఈ ప్రభుత్వానికి మేము ఎల్లప్పుడూ అండగా ఉంటామని గుంజ రేణుక నారాయణ స్పష్టం చేశారు.

ఉచిత హ్యాండీక్రాఫ్ట్ జ్యూవెలరీ వర్క్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆర్సెటీ ఆధ్వర్యంలో ని హ్యాండీక్రాఫ్ట్ జువెలరీ వర్క్ ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తులు ప్రారంభమయ్యాయని ఆర్సేటి డైరెక్టర్ అమర్ సింగ్ తెలిపారు. 14 రోజుల శిక్షణ కాలంలో ఉచిత హాస్టల్ వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. కామారెడ్డి జిల్లా గ్రామీణ ప్రాంత మహిళలు పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండి, ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ , ఐదు ఫోటోలతో సుల్లాబాదులోనీ ఆర్సిటీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9247540478 నెంబర్ కు కాల్ చేసి తెలుసుకోవాలన్నారు.

హ్యూమన్ రైట్స్ జిల్లా చైర్మన్‌గా దేవోల్లా రాములు

సికింద్రాబాద్‌లో నియామక పత్రం అందజేత.

మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తా: రాములు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ కామారెడ్డి జిల్లా చైర్మన్‌గా పాల్వంచ మండలం ఫరీద్‌పేటకు చెందిన దేవోల్లా రాములు ఎన్నికయ్యారు. సికింద్రాబాద్‌లోని అమృతవాణి నిలయంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయనకు ఈ బాధ్యతలను అప్పగించారు.అసోసియేషన్ నేషనల్ ఫౌండర్ డైరెక్టర్ సాల్మన్ రాజ్, డైరెక్టర్ రవికుమార్, లీగల్ వింగ్ చైర్మన్ ఊర్మిళ రాణి పాట్రో, స్టేట్ చైర్మన్ (రాష్ట్ర అధ్యక్షుడు) కొండ ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ మంజుల చేతుల మీదుగా దేవోల్లా రాములు ఈ నియామక పత్రాన్ని అందుకున్నారు.సమానత్వమే లక్ష్యం.. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ దేవోల్లా రాములు మాట్లాడుతూ.. జిల్లాలో మానవ హక్కుల పరిరక్షణకు తన వంతు శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మనిషిగా జన్మించిన ప్రతి ఒక్కరికీ కుల, మత, వర్గ, లింగ భేదాలు లేకుండా సంక్రమించే ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛను కాపాడటమే తమ సంస్థ ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతి మనిషి సమాజంలో గౌరవంగా, న్యాయంగా, సమానత్వంతో జీవించేలా బాధితులకు అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జాతీయ కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

క్షణాల్లో స్పందన.. ప్రాణాలకు రక్షణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

డయల్-100కు వచ్చిన సమాచారంతో కామారెడ్డి టౌన్ పోలీసులు తక్షణమే స్పందించి ఓ మహిళ, ఆమె కుమారుడి ప్రాణాలను కాపాడారు.కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ మహిళ ఆత్మహత్య చేసుకుంటానని చెప్పి తన కుమారుడితో కలిసి కామారెడ్డి రైల్వే స్టేషన్‌కు వెళ్లినట్లు డయల్-100కు సమాచారం అందింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసు సిబ్బంది అప్రమత్తమై డయలర్ నుండి మహిళ ఫోటోను సేకరించి సంఘటన స్థలానికి చేరుకున్నారు.పోలీసు సిబ్బంది కానిస్టేబుల్ నర్సా రెడ్డి, హోంగార్డ్ తిరుపతి చాకచక్యంగా వ్యవహరించి మహిళను, ఆమె కుమారుడిని గుర్తించి కేవలం 5 నిమిషాల్లో సురక్షితంగా రక్షించారు. అనంతరం వారికి భరోసా కల్పించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.సమయస్ఫూర్తితో స్పందించి ఇద్దరి ప్రాణాలను కాపాడిన కానిస్టేబుల్ నర్సా రెడ్డి, హోంగార్డ్ తిరుపతిలను జిల్లా ఎస్పీ గారు అభినందించారు.ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు కామారెడ్డి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా పనిచేస్తూ ప్రజాసేవలో ముందుంటారని జిల్లా ఎస్పీ తెలిపారు.

ఆలయ అభివృద్ధికి సహకరిస్తా. ఆర్జి త్రీ జి ఎం మధుసూదన్.

కమాన్ పూర్నీలగిరి వార్త: జూన్ 13.

కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆదివార స్వామి ఆలయ అభివృద్ధికి తమ వంతుగా సింగరేణి సంస్థపరంగా పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తారని ఆర్జీ3 జీఎం సుంకర మధుసూదన్ తెలిపారు. ఆలయ అభివృద్ధి కొరకు మంత్రి శ్రీధర్ బాబును కోరేగా ఆయన ఆర్ జి త్రీ జిఎం కు కలవాల్సిందిగా దామోదర్ కు తెలిపారు. దీంతోజిఎం కు ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ ఈవో కొనసకాంతరెడ్డి ఆధ్వర్యంలో వివిధ అభివృద్ధి పనుల కొరకై ఆర్ జి త్రీ జి యం కు వినతి పత్రాన్ని అందజేశారు. భక్తుల సౌకర్యం షెడ్డు నిర్మించాలని, ప్రాంగణం ముందుగా భూమిని చదును చేసేందుకు సహకరించాలని అలాగే ఆలయ ప్రాంగణంలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని ఆ వినతి పత్రంలో కోరారు. వారి వెంట డైరెక్టర్లు తీగల రాజయ్య , బూస శ్రీనివాస్, బొజ్జ సతీష్ కొంతం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ లో కలకలం

సీనియర్ నేత షబ్బీర్ అలీకి షోకాజ్ నోటీసులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి కాంగ్రెస్? పార్టీలో కలకలం రేగింది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించారనే ఆరోపణలపై సీనియర్ నాయకుడు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్?అలీకి టీపీసీసీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు పార్టీ చీఫ్? బొమ్మ మహేష్?కుమార్? గౌడ్ శనివారం ప్రకటన విడుదల చేశారు.ఇటీవల షబ్బీర్ అలీపై వచ్చిన అవినీతి ఆరోపణలు, ఓ మహిళా నాయకురాలిని ఉద్దేశించి చేసిన కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలను పార్టీ అధిష్టానం తీవ్రంగా పరిగణించింది. ఈ నేపథ్యంలోనే ఆయనకు వివరణ కోరుతూ షోకాజ్? నోటీసులు ఇచ్చింది. కొన్ని రోజులుగా సదరు సీనియర్?నేత చేసిన వ్యాఖ్యలపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ నడుస్తోంది. ముఖ్యంగా మహిళా నేత పట్ల ఆయన వ్యవహరించిన తీరు, మాట్లాడిన మాటలు సరికావని పార్టీ అంతర్గత సంభాషణల్లోనే కాకుండా, బహిరంగంగానూ విమర్శలు వచ్చాయి.? గతంలో షబ్బీర్ అలీ వ్యాఖ్యలపై బహిరంగంగా స్పందించి.. ఆయనకు వ్యతిరేకంగా మాట్లాడిన పీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డికి కూడా పీసీసీ షోకాజ్? నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన శుక్రవారం క్రమశిక్షణ కమిటీ ముందు తన వివరణ కూడా ఇచ్చుకున్నారు. పార్టీ అంతర్గత విషయాలను మీడియా ముందుకు తీసుకెళ్లడం, తోటి నాయకుడిపై బహిరంగ విమర్శలు చేయడం కూడా క్రమశిక్షణా రాహిత్యమేనని భావించిన అధిష్టానం ఆయనకు గతంలో నోటీసులిచ్చింది.

?ఈ షోకాజ్? నోటీసులపై పీసీసీ

అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. పార్టీ లైన్? దాటితే ఎట్టిపరిస్థితుల్లో ఊరుకునేది లేదన్నారు. పార్టీలో మహిళలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. మహిళలకు సముచిత స్థానం కల్పించడంలో కాంగ్రెస్?పార్టీ ముందుంటుందన్నారు. పార్టీలో సీనియర్లు, జూనియర్లు అనే తేడా లేకుండా ఎవరైనా మహిళల పట్ల చులకనగా మాట్లాడితే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాజాగా షబ్బీర్?అలీకి సైతం నోటీసులు జారీకావడంతో ఈ వివాదం ఇంకా ఎక్కడిదాకా వెళ్తుందోననే చర్చ కామారెడ్డిలో జరుగుతోంది.

రైలు ఢీకొని గుర్తుతెలియని మహిళ మృతి

ఆచూకీ కోసం పోలీసుల విజ్ఞప్తి

కామారెడ్డి రైల్వే ఎస్సై లింబాద్రి ప్రకటన

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తేదీ 11 జూన్ 2026 రాత్రి రైల్వే ట్రాక్ పాత రాజంపేట ఏరియా వేలుమా ఫంక్షన్ హాల్ పై భాగంలో ఒక గుర్తు తెలియని మహిళ రైల్వే ట్రాక్ దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు గుద్దడం వలన మహిళ తలకు బలమైన రక్త గాయం మరియు కుడికాలు విరిగినది ఎడమకాలు షీలా మండ కిందికి విరిగినది. మహిళ వయసు అందాజ 40 నుండి 50 సంవత్సరములు ఉంటుంది. అక్కడికక్కడే మరణించినది ఇట్టి మహిళను గుర్తుపట్టడానికి ఎలాంటి ఐడి ప్రూఫ్స్ లభించలేవు. కాబట్టి తమరు అన్ని పత్రికలలో ప్రచురించగలరు. ఎత్తు 5.1 రౌండ్ ఫేస్‌చామన ఛాయా కలర్‌బ్లాక్ అండ్ వైట్ హెయిర్‌బట్టలు చీర బ్లూ కలర్ వైట్ వైట్ కలర్ చెక్స్ బ్లౌజ్ బ్లూ అండ్ వైట్ కలర్ చెక్స్ పిట్టికోట్ గ్రీన్ కలర్ పుట్టుమచ్చ ఎడమ చేయి పై కలదు రెండు చిన్న ముక్కుపుడకలు కలవు చెవులకు మూడు చోట్ల చిన్నచిన్న కమ్మలు కలవు. ఎవరికైనా ఎలాంటి సమాచారం తెలిసిన సాధు లింబాద్రి రైల్వే ఎస్సై ఆప్ పోలీస్ కామారెడ్డి సెల్ ఫోన్ నెంబర్ 87 126 58 614 కు సమాచారం ఇవ్వగలరు.

సింగరేణి సంస్థను సర్వనాశనం చేసిన మీరే నీతులు చెబుతారా.... ఎమ్మెల్యే గండ్ర

జయశంకర్ భూపాలపల్లి.జూన్ 13

నీలగిరి వార్త:

సింగరేణిని సర్వనాశనం చేసిన వారే ఇప్పుడు దాని పరిరక్షకులుగా మాట్లాడటం రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నిజాన్ని అబద్ధంగా,అబద్ధాన్ని నిజంగా మార్చే సంస్కృతి ఈ రాష్ట్రంలో ఒక్క కేసీఆర్ కుటుంబానికే అలవాటైందని ఘాటుగా విమర్శించారు. భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిని ఆదాయ వనరుగా కాకుండా దోపిడీ కేంద్రంగా మార్చిందని ఆరోపించారు. అందినకాడికి దోచుకుని, ఇప్పుడు సింగరేణి కోసం ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు మాట్లాడటం ప్రజలను మోసం చేసే ప్రయత్న మేనన్నారు. భూపాలపల్లికి రావాల్సిన 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంటును రాజకీయ ప్రయోజనాల కోసం యాదాద్రికి తరలించారని ఆరోపించారు. ప్రాజెక్టు వ్యయాలను అమాంతం పెంచి వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. నాసిరకం సామగ్రి, అవినీతి నిర్మాణాలతో ప్లాంటును పనికిరాని స్థితికి చేర్చారని అన్నారు.అలాగే సింగరేణి పరిధిలోని ప్రజల అభివృద్ధికి ఖర్చు చేయాల్సిన డీఎంఎఫ్‌టీ, సీఎస్ఆర్ నిధులను సిద్ధిపేట, హైదరాబాద్ వంటి ఇతర ప్రాంతాలకు తరలించింది బీఆర్ఎస్ ప్రభుత్వమే కాదా అని ప్రశ్నించారు. గనుల వల్ల ఇబ్బందులు పడుతున్న భూపాలపల్లి ప్రజలకు న్యాయం చేయకుండా, రాజకీయ ప్రయోజనాల కోసం నిధులను మళ్లించారని ఆరోపించారు.మాజీ మంత్రి హరీష్ రావు భూపాలపల్లి పర్యటనలో సింగరేణిపై మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. సింగరేణిని బలహీనపరిచిన వారే ఇప్పుడు దాని గురించి నీతులు చెప్పడం ప్రజలు గమనిస్తున్నారు అని వ్యాఖ్యానించారు.

ప్రజల తీర్పును ఇంకా అర్థం చేసుకోని బి.ఆర్.ఎస్ పదేళ్ల పాలనలో అవినీతి, అక్రమాలు, ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో రాష్ట్రాన్ని నష్టపరిచిన బీఆర్ఎస్‌కు ప్రజలు ఇప్పటికే గుణపాఠం చెప్పారని అన్నారు. అయినప్పటికీ తమ తప్పులను అంగీకరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం వారి రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్,టౌన్ అధ్యక్షుడు దేవన్,కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు

ప్రజల కోసం ప్రభుత్వం నిరంతరం పని చేస్తుంది

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క

నీలగిరి వార్త: మంచిర్యాల :

ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం జిల్లాలోని దండేపల్లి ఐ.టి. ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు రాష్ట్ర షెడ్యూల్ తెగలు గిరిజన మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర రవాణా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ శాసనమండలి సభ్యులు దండే విఠల్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మంచిర్యాల భూపాలపల్లి రామగుండం నియోజకవర్గాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గండ్ర సత్యనారాయణ మక్కన్ సింగ్ ఠాకూర్ మంచిర్యాల రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్లు ధర్ని మధుకర్ మహంకాళి స్వామి లతో కలిసి శంకుస్థాపన చేశజరిగిందని రాబోవు గోదావరి పుష్కరాలలో పుష్కర ఘాట్ల నిర్మాణం అవసరమైన వన్నామని తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు 70 కోట్ల రూపాయల నిధులతో గూడెం దేవాలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొనసాగుతుందని పిప్రి వేదికగా రాష్ట్ర ముఖ్యమంత్రి చే గూడెం ఆలయ అభివృద్ధికి నిధులు మంసంక్షేమం వ్యవసాయ రంగ అభివృద్ధిలో భాగంగా గూడెం గుట్ట పరిధిలో 74 కోట్ల రూపాయల అంచన్ధాకి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అన్ని రంగాల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంచి ర్యాల నియోజకవర్గ పరిధిలో విద్య వైద్యం వ్యవసాయ, ఆధ్యాత్మిక రంగాల అభివృద్ధిలోకృషి అభినందనీయమని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు భవిష్యత్తులో ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు. రాష్ట్ర ఐ. టి. శాఖ మంత్రి మాట్లాడుతూ దేవాదాయ శాఖ అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. రాబోవు గోదావరి పుష్కరాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిధులు కేటాయించి పనులు చేపట్టడం జరిగిందని ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. మంచిర్యాల శాసన సభ్యులు మాట్లాడుతూ గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా మంచిర్యాల నియోజకవర్గంలో ఏ. నియోజకవర్గ పరిధిలోని దండేపల్లి లక్షెట్టిపేట హాజీపూర్ మండలాలతో పాటు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు అనంతరం పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 9 కోట్ల 70 లక్షల గ్రామ సంఘ భవనాల నిర్మాణం లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో 2 కోట్ల 30 లక్షల రూపాయల నగ రాభివృద్ధి నిధులతో సి.సి. రోడ్డు పనులు 2 కోట్ల రూపాయలతో మురు గునీటి కాలువ నిర్మాణ పనులు దండేపల్లి మండలం గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం పరిధిలో 58 ఓట్ల రూపాయల అంచనా నిధులతో ఆలయ పున: నిర్మాణం ఇతర అభివృద్ధి పనులు లక్షెట్టిపేట దండేపల్లి మండలాలలోని మోదెల ద్వారక గుడి రేవు గ్రామాల సమీపంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ఎడమవైపున 74 కోట్ల 40 లక్షల రూపాయల అంచనా నిధులతో మినీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఫాజుల్ నగర్ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సమన్వయ సమావేశం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోయినేని కరుణాకర్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోయినేని కరుణాకర్ ఆధ్వర్యంలో ఫాజుల్ నగర్ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సమన్వయ సమావేశం జరిగింది ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు గ్రామంలో కార్యకర్తలందరూ సమన్వయంతో పని చేయాలని రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చర్చించుకోవడం జరిగింది ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నది ఫాజుల్ నగర్ గ్రామానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంజూరీ చేయించిన రాణఖీ నిధుల ప్రొసీడింగ్స్ గౌడ సంఘానికి 4 లక్షల నిధులు.ఎస్సీ కమ్యూనిటీ హాల్ కి మూడు లక్షలు. ప్రభుత్వ పాఠశాలకు 1,80,000 బోరు మోటర్ ఎస్సీ కాలనీలో 1,80,000 బోర్ మోటర్ ఈజీఎస్ ద్వారా పది లక్షల రూపాయల సిసి రోడ్డులను మంజూరీ కావడం జరిగినది ఇట్టి పనులు త్వరగా పూర్తిచేయాలని ఈ సమావేశంలో సూచించడం జరిగినది. అభివృద్ధి పనులకు సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు. సర్పంచ్ గడ్డం నికిత శేఖర్ చెక్కర తిరుపతి కాశీ గౌడ్ పెద్దులు. మోహన్ గోవర్ధన్



వెంకటేష్. మండల నాయకులు వకుళాభరణం శ్రీనివాస్ సర్పంచులు రంగు వెంకటేష్ గౌడ్. లింగంపల్లి సర్పంచ్ సామ తిరుపతిరెడ్డి ఎడపల్లి అనిల్. కార్యకర్తలు పాల్గొన్నారు

ఫేక్ వాయిస్ రికార్డింగ్‌లపై సమగ్ర విచారణ జరపాలి

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పేరుతో సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానళ్లు, వాట్సాప్ గ్రూపులు మరియు కొన్ని మీడియా సంస్థల్లో ప్రసారం అవుతున్న ఫేక్ వాయిస్ రికార్డింగ్‌లపై సమగ్ర విచారణ జరిపి, వాటిని ఫోరెన్సిక్ పరీక్షలకు పంపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు రూపంలో కోరారు.

ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు జిల్లా ఎస్పీ, డీఎస్పీ, కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోలకు ఫిర్యాదు సమర్పించారు.ఫిర్యాదులో నాయకులు మాట్లాడుతూ, ఇటీవల కొన్ని వాయిస్ రికార్డింగ్‌లను షబ్బీర్ అలీ కి సంబంధించినవిగా ప్రచారం చేస్తూ ఆయన వ్యక్తిగత, సామాజిక మరియు రాజకీయ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి కుట్రపూరితంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆడియోలను ఎడిట్ చేయడం, మార్ఫింగ్ చేయడం లేదా కృత్రిమ మేధస్సు (ఆ×) ద్వారా వాయిస్‌లను సృష్టించడం సాధ్యమవుతున్న నేపథ్యంలో, సంబంధిత ఆడియోల ప్రామాణికతను శాస్త్రీయంగా నిర్ధారించాలని వారు డిమాండ్ చేశారు.సోషల్ మీడియా, యూట్యూబ్, వాట్సాప్ తదితర మాధ్యమాల్లో ప్రసారం అవుతున్న ఆడియోల మూలాలను గుర్తించి, అసలు ఫైళ్లను స్వాధీనం చేసుకుని ఫోరెన్సిక్ పరీక్షలు నిర్వహించాలని కోరారు. అలాగే తప్పుడు, కల్పిత లేదా మార్ఫింగ్ చేసిన ఆడియోలను తయారు చేసి ప్రచారం చేసిన వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఆడియోల ప్రామాణికత నిర్ధారణ కాకముందే వాటిని పదేపదే ప్రసారం చేసి వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్న మీడియా సంస్థలు, సోషల్ మీడియా నిర్వాహకుల పాత్రపై కూడా విచారణ జరపాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణ పూర్తయ్యే వరకు సంబంధిత అనుమానాస్పద ఆడియోలను నిరాధార ప్రచారంగా ప్రసారం చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని

కోరారు.అదేవిధంగా ఈ వ్యవహారంలో కుట్ర, పరువు నష్టం, ప్రజలను తప్పుదోవ పట్టించడం లేదా సామాజిక ఉద్రిక్తతలు సృష్టించే ఉద్దేశం ఉందా అనే కోణంలో కూడా సమగ్ర దర్యాప్తు జరిపి, దోషులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు పోలీసు అధికారులను కోరారు.

ఈ కార్యక్రమంలో గూడెం శ్రీనివాస్ రెడ్డి, పాత రాజు,పండ్ల రాజు, గుడుగుల శ్రీనివాస్, రాజా గౌడ్,చాట్ల రాజేశ్వర్, భూమని బాలరాజు, ఇప్ప శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, సలీం, మీసాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానపీఠ సినారెకు ఘనంగా 9 వ వర్ధంతి వేడుకలు నివాళులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలంలోని హనుమాజీపేట గ్రామం నందు కవితా కర్పూర క్షేత్రంలో డాక్టర్ సి నారాయణ రెడ్డి తొమ్మిదవ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించినైనది ముందుగా వారి చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి ఘన నివాళి చేయనైనది. అనంతరం వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ రాజన్న సిరిసిల్ల జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమైక్య రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల విభాగం వివిధ కళా సంస్థలతో పాటు తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరమ్ కళాకారుల విభాగం ప్రతినిధుల పక్షాన పాల్గొనడం జరిగింది కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ గాయకులు కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ జ్ఞానపీఠ పురస్కార గ్రహీత పద్మభూషణ్ మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ సి.నారాయణరెడ్డి వ్రాసిన సినీ జానపద గీతాలను కళాకారులు ఆలపించినది డాక్టర్ సి.నారాయణరెడ్డి రాజ్యసభ నిధుల నుండి కళాకారుల కొరకు కళామందిరములతోపాటు సినారె సాహితీ సదనములు కూడా నిర్మించిన ఘనత వారికే దక్కిందని గుర్తు చేశారు వేములవాడ పట్టణ అభివృద్ధిలో భాగంగా సినారే కళామందిరమును పునర్నిర్మానం చేయుట కొరకు వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ గారు ప్రత్యేక కృషి చేయగలరని కళాకారుల పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాం

మురళీధర్ దేశ్ పాండే గారికి నివాళులు అర్పించిన కళాకారులు తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ జానపద సకల కళల పరిరక్షణ పరిరక్షణ సమితి అధ్యక్షులు మురళి దేశ్ పాండే గారికి వేములవాడ పట్టణంలోని సినారె కళామందిరం నందు పాండే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించనైనది ఈ కార్యక్రమంలో కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి సీనియర్ పాత్రికేయులు తీగల మల్లికార్జున్ జిల్లా కళాకారుల విభాగంప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ జిల్లా ఉపాధ్యక్షులు కనపర్తి హనుమాన్లు బొప్ప దేవయ్య కళాకారులు గొర్రె శంకర్ మామిండ్ల సత్తయ్య తదితరులు కళాకారులు పాల్గొన్నారు

జీవన్ రెడ్డి వాఖ్యలకు వైఎస్సార్ ఆత్మ ఘోషిస్తుంది

అమావాస్య పున్నంకు వేములవాడ కు వచ్చే వారు కూడా అబివృద్ధి పై మాట్లాడుతున్నారు

జీవన్ రెడ్డి సభలో అన్ని అబద్ధాలు మాట్లాడారువచ్చే ఎన్నికల్లో వేములవాడ సిరిసిల్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

జీవన్ రెడ్డి వాఖ్యలకు వైఎస్సార్ ఆత్మ ఘోషిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. శనివారం వేములవాడ పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కేటీఆర్ జీవన్ రెడ్డి కౌంటర్ గా మీడియా సమావేశం నిర్వహించారు..వారు మాట్లాడుతూ వేములవాడలో బిఆర్ఎస్ నిర్వహించిన సమావేశం వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. ' కార్యక్రమం పేరుతో నిర్వహించిన సభను బిఆర్ఎస్ నాయకులు అబద్ధాల ప్రచార వేదికగా మార్చారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కేటీఆర్, బిఆర్ఎస్ నాయకత్వం గతంలోనూ అబద్ధాలతోనే రాజకీయ మనుగడ సాగించిందని, ప్రజలు ఆ వాస్తవాలను గుర్తించే 2023లో అధికారానికి దూరం చేశారని పేర్కొన్నారు. అయినప్పటికీ తమ తప్పులను సమీక్షించుకోకుండా మళ్లీ అసత్య ప్రచారానికి పాల్పడటం దురదృష్టకరమన్నారు.కేటీఆర్ సభ ద్వారా ఒక తప్పుడు ప్రచారనికి శ్రీకారం చుట్టారనీ,కేటీఆర్ కల్వకుంట్ల కుటుంబశీ మాత్రమే అబద్ధాలు ఆడతారు అనుకున్న నేడు వాళ్ళతో జీవన్ రెడ్డి కలిసిపోయారున్నారు..మేము రాసిచ్చిన బాండ్ పేపర్ పై ఉన్న హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు..గత ప్రభుత్వం కేసీఆర్ రాష్ట్రాన్ని ఆర్థిక దివాళా తీపిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి సంక్షేమాన్ని ఎక్కడ కూడా ఆపకుండా పనిచేస్తున్నారని తెలిపారు..50 సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేయానీ అప్పును కేసీఆర్ కేవలం 10 సంవత్సరాలలో చేశారన్నారు.. ఈ నేపథ్యంలో ప్రభుత్వం హామీలు అమలు చేయడం లేదని బిఆర్ఎస్ నేతలు మాట్లాడటం ప్రజలను మోసం చేయడమేనన్నారు.2014లో రూ.75 వేల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని బిఆర్ఎస్‌కు అప్పగిస్తే, పదేళ్లలో రూ.8 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో శ్రీశైలం, నాగార్జునసాగర్, ఎస్ఆర్ఎస్పి, జూరాల, ఎల్లంపల్లి వంటి అనేక ప్రాజెక్టులు నిర్మించబడ్డాయని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును గొప్పగా చెప్పుకునే బిఆర్ఎస్ నాయకులు, అది నేడు కుంగిపోవడానికి కారణమైన అవినీతి, అక్రమాల గురించి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.బిఆర్ఎస్‌లో చేరిన జీవన్ రెడ్డి వాస్తవాలకు విరుద్ధంగా మాట్లాడుతున్నారని విప్ మండిపడ్డారు.వరద కాలువను కేసీఆర్ ఆలోచనగా చెప్పడం చరిత్రను వక్రీకరించడమేనన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చొరవతోనే వరద కాలువ నిర్మాణం జరిగిందని, 2012లో ఎస్ఆర్ఎస్పి ద్వారా ఆ కాలువలో నీటిని తీసుకువచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.అదేవిధంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి వేములవాడ ప్రాంతానికి నీటిని అందించే కాలువల కోసం 2005లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం రూ.1737 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ఫాజుల్‌నగర్ ప్రాజెక్టు, రుద్రంగి నాగారం చెరువు అభివృద్ధి వంటి పనులు కూడా కాంగ్రెస్ హయాంలోనే జరిగాయని పేర్కొన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిన తర్వాత కూడా దానికి సంబంధించిన లోపాలను కాంగ్రెస్ ప్రభుత్వంపై నెట్టివేయడం సరికాదన్నారు. జాతీయ డ్యామ్ భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్ఏ) సూచనల మేరకే మరమ్మతుల విషయంలో జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని తెలిపారు.వేములవాడ

అభివృద్ధిపై బిఆర్ఎస్ చేస్తున్న విమర్శలు పూర్తిగా నిరాధారమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజన్న ఆలయ అభివృద్ధి, పట్టణ రోడ్ల విస్తరణ, వంతెనల నిర్మాణం, కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఇవన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డికి అన్ని విధాలుగా అవకాశాలు కల్పించిందని, అయినప్పటికీ ఇప్పుడు పార్టీపై విమర్శలు చేయడం సరైన రాజకీయ సంస్కృతి కాదని అన్నారు. ఒక వ్యక్తి వల్లే పార్టీ నడవదని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, కార్యకర్తల బలంతో ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.కాళికోట సూరమ్మ చెరువు కోసం గతంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి పోరాటాలు చేసిన విషయాన్ని జీవన్ రెడ్డి మర్చిపోయారని అన్నారు. ఒకప్పుడు తీవ్రంగా విమర్శించిన వారినే ఇప్పుడు ప్రశంసించడం ఆయన రాజకీయ అవకాశవాదానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు.రేవంత్ రెడ్డి ని వ్యక్తిగతంగా దూషించడం, కాంగ్రెస్ పార్టీని కించపరిచే వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబానికి చెందిన ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కాదని, ప్రజల కోసం పనిచేసే జాతీయ పార్టీ అని పేర్కొన్నారు.వేములవాడ ప్రజలు, రైతులు ఎంతో చైతన్యవంతులని, ఎవరి హయాంలో ఏ అభివృద్ధి జరిగిందో వారికి బాగా తెలుసని అన్నారు. గత పదేళ్లలో వెనుకబడిన వేములవాడను అభివృద్ధి బాటలో నడిపించే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందన్నారు.బిఆర్ఎస్ సభలో చేసిన అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని, వాస్తవాలను ప్రజలకు తెలియజేయడానికే మీడియా సమావేశం నిర్వహించామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన, సంక్షేమం, అభివృద్ధి అనే లక్ష్యాలతో ముందుకు సాగుతోందని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని వెల్లడించారు. వేములవాడను అభివృద్ధి పథంలో నడిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

అనంతపల్లి గ్రామంలో మన ఊరు- మన బడి- బడిబాట కార్యక్రమం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ముఖ్య అతిథిగా సర్పంచ్ చిలుక బాబు ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం అనంతపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది గ్రామంలో ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం పాఠశాలలో అందుబాటులో ఉన్నది విద్యా సదుపాయాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులు, రెండు జతల యూనిఫామ్ ఉచిత మధ్యాహ్న భోజనము, రాగి జావా ,వంటి సౌకర్యాలు ప్రభుత్వం ద్వారా అందజేస్తున్నమని వివరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలుక బాబు, ఉప సర్పంచ్ సుజాత అనిల్ యాదవ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వైష్ణవి, ప్రధాన ఉపాధ్యాయులు ప్రేమ్ సాగర్, ఉపాధ్యాయుడు శ్రీనివాస్ చారి,అంగన్వాడి టీచర్ లత 8వ వార్డు సభ్యులు అయితం అంజయ్య విద్యార్థి విద్యార్థుల వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

'పోకిరి' స్టైల్లో దొంగను పట్టుకున్న కామారెడ్డి పోలీసులు

'ఆపరేషన్ కవచ్' పంజా.. గంటల్లోనే చోరీ కేసు ఛేదన -- నిందితుడి అరెస్ట్, సొత్తు స్వాధీనం

డయల్-100 అలర్ట్... కంట్రోల్ రూమ్ కమాండ్.. పక్కా స్కెచ్‌తో దొంగను పట్టుకున్న కామారెడ్డి పోలీసులు

నేరస్థులకు నిద్రలేకుండా చేస్తున్న 'ఆపరేషన్ కవచ్'..

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

మనం ఒకసారి కమిట్ అయితే మన మాట మనమే వినం" అన్న రేంజ్ లో సినిమా స్క్రీన్ ప్లేని తలపించేలా కామారెడ్డి జిల్లా పోలీసులు మెరుపు వేగంతో స్పందించి, రంగంలోకి దిగితే ఎలా ఉంటుందో నిరూపించారు. అర్ధరాత్రి దొంగతనం జరిగితే.. తెల్లవారేసరికి నిందితుని దొంగతనం జరిగిన కొన్ని గంటల్లోనే అదీ సినిమాటిక్ స్టైల్లో చేజ్ చేసి నిందితుడిని కటకటాల వెనక్కి నెట్టారు. కామారెడ్డి పోలీసులు అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ఆపరేషన్ కవచ్' మరియు 'పోలీస్ కంట్రోల్ రూమ్' సమన్వయం ఎంత పక్కాగా పనిచేస్తుందో ఈ ఘటన మరోసారి ప్రూవ్ చేసింది. లింగాపూర్ గ్రామంలో జరిగిన ఇంటి చోరీ కేసును కేవలం గంటల వ్యవధిలోనే 'షార్ప్ అండ్ స్వీట్' గా ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేయడమే కాకుండా చోరీ సొత్తును రికవరీ చేసి, నేరస్థులకు వెన్నులో వణుకు పుట్టిస్తూ, ప్రజలకు కొండంత భరోసా కల్పిస్తూ "నేరస్థులకు భయం.. ప్రజలకు భరోసా" అనే నినాదాన్ని నిజం చేశారు. తేదీ 11.06.2026 రాత్రి... దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగాపూర్ గ్రామంలో ఓ వ్యక్తి తన ఇంటికి తాళం వేసి, హాయిగా ఇంటి ముందు నిద్రపోయాడు. కట్ చేస్తే... తెల్లవారుజామున (12.06.2026) ఇంట్లో ఏదో వింత శబ్దం. కళ్ళు తెరిచి లోపలికి వెళ్లి చూసేసరికి అక్కడొక అపరిచిత వ్యక్తి సామాన్లు వెతుకుతున్నాడు. యజమానిని చూడగానే ఆ దొంగ 'అక్కడి నుంచి తోకముడిచాడు. లోపల చూస్తే ఒక మొబైల్ ఫోన్, రూ.2,500 క్యాష్ మాయమయ్యాయి. ఇక్కడే అసలు సినిమా మొదలైంది. బాధితుడు కంగారు పడకుండా వెంటనే డయల్-100కు కాల్ చేసి, దొంగ పారిపోయేటప్పుడు వేసుకున్న బట్టల వివరాలను (డ్రెస్ కోడ్) పూసగుచ్చినట్లు చెప్పాడు.ఇక అంతే... కామారెడ్డి జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ ఒక్కసారిగా యాక్షన్ మోడ్‌లోకి వచ్చింది. నిమిషాల వ్యవధిలో వైర్‌లెస్ సెట్లు గర్జించాయి. కంట్రోల్ రూమ్ సిబ్బంది పక్కా ప్లానింగ్‌తో అలర్ట్ మెసేజ్‌ను జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లకు, నైట్ పెట్రోలింగ్ బృందాలకు, బ్లూ కోల్ట్స్ సిబ్బందికి చేరవేశారు. ముఖ్యంగా గ్రౌండ్ లెవల్‌లో ఉన్న 'ఆపరేషన్ కవచ్' టీమ్స్ మొత్తాన్ని ఒక కంటిన్యూయస్ నిఘా వలయంగా మార్చేశారు.దొంగ ఏ దారిలో వెళ్లినా తప్పించుకోలేనంత పక్కాగా రూట్ మ్యాప్ జియో-ఫెన్సింగ్ లాగా అలర్ట్ చేశారు.లింగాపూర్ నుంచి కామారెడ్డికి వెళ్లే దారిలో 'వసుంధర వెంచర్' సమీపంలో ఆపరేషన్ కవచ్ చెక్‌పోస్ట్‌ను పోలీసులు అప్పటికే లాక్ చేసేశారు. ప్రతి వాహనం తనిఖీ అయితే తప్ప వెళ్లకుండా చేశారు. సరిగ్గా అదే సమయంలో తాడ్వాయి వైపు నుంచి కామారెడ్డికి వస్తున్న ఒక ఆటో అక్కడ ఆగింది.పోలీసుల షార్ప్ ఐస్ ఆటోలో కూర్చున్న ఓ వ్యక్తిపై పడ్డాయి. కంట్రోల్ రూమ్ ఇచ్చిన డ్రెస్ డిస్క్రిప్షన్.. ఆ వ్యక్తి వేసుకున్న బట్టలు వందకు వంద శాతం మ్యాచ్ అయ్యాయి!. ఏమాత్రం చాన్స్ ఇవ్వకుండా అతడిని లౌక్యంగా అదుపులోకి తీసుకున్నారు.పోలీస్ స్టైల్లో విచారించేసరికి సదరు నిందితుడు తలవంచక తప్పలేదు. తానే లింగాపూర్‌లో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. అతని వద్ద నుంచి చోరీకి గురైన మొబైల్ ఫోన్, రూ.2,500 నగదును రికవరీ చేశారు. రాథోడ్ బొజ్జు (45), తండ్రి: లింబయ్య. నివాసం :కన్నాపూర్ తాండా, రామారెడ్డి మండలం (వృత్తి: కూలీ) ఇతను మామూలోడు కాదు.. పాత నేరస్థుడు! గతంలో దేవునిపల్లి, నిజామాబాద్ ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇతనిపై పలు దొంగతనం కేసులు ఉన్నాయి. జైలు శిక్ష కూడా అనుభవించి వచ్చాడు. దేవునిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిని కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం ఆదేశాల మేరకు జైలు గదికి (రిమాండ్) తరలించారు.జిల్లాలో అమలు చేస్తున్న "ఆపరేషన్ కవచ్" ఒక పక్కా రక్షణ కవచంలా పనిచేస్తోందని, నేరాల నియంత్రణకు, అనుమానితుల వేటకూ ఇది బెస్ట్ వెపన్ అని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజలు కూడా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, కాలనీల్లో గానీ, గ్రామాల్లో గానీ ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించి భాగస్వాములు కావాలని కోరారు. ఈ ఆపరేషన్‌లో అసాధారణమైన ప్రతిభ, సమర్థత కనబరిచిన పోలీస్ సిబ్బందిని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. గ్రౌండ్ లెవల్‌లో చాకచక్యంగా వ్యవహరించి దొంగను పట్టుకున్న హెడ్ కానిస్టేబుల్ ఏఆర్ శంకర్, కానిస్టేబుళ్లు మోసిన్, రంజిత్, గంగారంలతో పాటు... కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా మెరుపు వేగంతో స్పందించి సకాలంలో వైర్‌లెస్ అలర్ట్ అందించిన కానిస్టేబుళ్లు సంతోష్ రెడ్డి, రమేష్, దేవరాజ్లను ఎస్పీ కార్యాలయానికి పిలిపించి, నగదు బహుమతులు (క్యాష్ రివార్డ్స్) అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం . రాజేష్ చంద్ర, ఐపీఎస్ మాట్లాడుతూ , సిబ్బంది చూపిన అప్రమత్తత, వేగవంతమైన స్పందన, సమన్వయంతో కూడిన విధి నిర్వహణ వల్లే నేరం జరిగిన కొద్ది గంటల్లోనే నిందితుడిని పట్టుకుని చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం సాధ్యమైందన్నారు. ప్రజల భద్రతే పోలీసు శాఖకు అత్యంత ప్రాధాన్యత అని, జిల్లాలో అమలు చేస్తున్న 'ఆపరేషన్ కవచ్' నేరాల నియంత్రణలో సమర్థవంతమైన ఫలితాలు ఇస్తోందని తెలిపారు. ఇదే కర్తవ్యనిబద్ధత, సేవా భావంతో ప్రతి పోలీసు సిబ్బంది పనిచేసి ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందిని గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

"మన బడి - స్వచ్ఛ బడి" కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సునీల్ రావు

కరీంనగర్ జూన్ 13నీలగిరి వార్త:

కరీంనగర్ నగరంలోని 42వ డివిజన్ భగత్‌నగర్ పోలీస్ క్వార్టర్స్ ప్రాథమిక పాఠశాలలో శనివారం "మన బడి - స్వచ్ఛ బడి" కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు పాల్గొని పాఠశాల ఆవరణను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా సునీల్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ ఆదివరాయ స్వామి సన్నిధిలో అన్నదానం.

కమాన్ పూర్ నీలగిరి వార్త:
జూన్ 13.

కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆది వరహాస్వామి క్షేత్రంలో పెద్ద పల్లి ట్రాఫిక్ ఎస్ఐ సహదేవ్ సింగ్ అన్నదాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముందుగా స్వామి వారి సన్నిధిలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారి వద్ద అభిషేకం నిర్వహించారు. అనంతరం సింగ్ సహదేవ్ తో పాటు కుటుంబ సభ్యులను ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ డైరెక్టర్లు తీగల రాజయ్య గౌడ్, బొజ్జ సతీష్, భూస శ్రీనివాస్, కొంతం శ్రీనివాస్, లు సింగ్ సహదేవుకు స్వామివారి ప్రతిమను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోల్ దాసరి సది, చింతపండు మధు, ఎలా బోయిన

మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా.

కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్.

కమాన్ పూర్నీలగిరి వార్త:
జూన్ 13..

రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో కమాన్ పూర్ గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. ఆయన ప్రజా క్రాంతి తో మాట్లాడారు. ప్రజా క్రాంతి: ప్రజలు మిమ్ములను నమ్మి ఓటు వేశారు మీ అభివృద్ధి పనులు ఏమిటి. రంగు సత్యనారాయణ గౌడ్: రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి సహాయ సహకారాలతో కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో 10 సంవత్సరాల పాటు పెండింగ్లో ఉన్న పనులన్నీ చేస్తాను. ప్రజా క్రాంతి కమాన్ పూర్ గ్రామంలోని ఇస్లాం నగర్ లో రోడ్లు త్రాగునీటి సౌకర్యం సరిగ్గా లేదు మీ వివరణ ఏంటిది. సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ గత పాలకులు చాలావరకు మిషన్ భగీరథ పేరుతో రోడ్లు పైపులైన్లు ధ్వంసం చేయడం జరిగింది. దీంతో చాలావరకు రోడ్లు అద్వాన స్థితిలో ఉన్నాయి వాటికి పూర్తిస్థాయిలో మంత్రి శ్రీధర్ బాబు మరియు అధికారుల సహాయ సహకారాలతో యధావిధిగా రోడ్లను వేయడం జరుగుతుంది. ప్రజా క్రాంతి ముఖ్యంగా కమాన్ పూర్ లో ప్రతి శుక్రవారం జరిగే అంగడి బజార్ ఇరుకుగా ఉంది దానికి ఏమైనా పరిష్కారం చూపుతారా. రంగు సత్యనారాయణ గౌడ్ సర్పంచ్ శుక్రవారం అంగడిని మా యొక్క పాలక వర్గం తో చర్చించి శ్రీ ఆది వరహస్వామి ఆలయ రోడ్డుకి ఇరువైపులా పెట్టేందుకు ఏర్పాటు చేస్తున్నాం. ప్రజా క్రాంతి ఇటీవల మీరు కమాన్ పూర్ సర్పంచిగా గెలిచిన ఐదు నెలల్లో చేసిన పనులు ఏంటి. ..? సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ గోకుల్ నగర్, ఇస్లాం నగర్, కేశవ నగర్, ఇందిరానగర్, హనుమాన్ నగర్, పాత ఎస్సీ కాలనీ, బాపూజీ నగర్ , రాంనగర్ లో చాలా రోజులుగా త్రాగునీటి ఇబ్బందులు ఉండేవి వాటికి నూతన పైప్ లైన్ వేసి పరిష్కారం చేయడం జరిగింది. వీటితో పాటు మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో 10 లక్షల రూపాయల వ్యయంతో అంగడి బజార్ రోడ్డు తహసిల్ కార్యాలయం వరకు సిసి రోడ్డు వేయడం జరిగింది. అలాగే ఇటీవలే మంత్రి శ్రీధర్ బాబు 43 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. దీనికిగాను20 లక్షలతో వైకుంఠ రథం, 13 లక్షలు చిల్డ్రన్ పార్క్, 10 లక్షల రూపాయలతో బస్సు షెల్టర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని జరుగుతుంది. వీటితోపాటు మరో 15 లక్షలు ఇటీవలే మంజూరయ్యాయి అవసరం ఉన్నచోట వాటిని రోడ్లు వేయడం జరుగుతుంది. అలాగే ఎక్స్ రోడ్ పైన 10 లక్షల వ్యయంతో మరొక బస్ షెల్టర్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రజా క్రాంతి పిల్లి పల్లెకు వెళ్లే రహదారిలో మరియు చాలా చోట్ల రాత్రివేళ చీకటిగా ఉంటుంది. సర్పంచ్ రంగు సత్యనారాయణ గ్రామంలో ప్రతి వాడన వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఏదైనా సమస్యలున్నచో నేరుగా తమకు తెలియజేయాలి అన్నారు. ప్రజా క్రాంతి గ్రామానికి ఇందిరమ్మ గృహాలు ఎన్ని మంజూరు అయ్యాయి. సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ కమాన్ పూర్ గ్రామపంచాయతీకి 53 ఇందిరమ్మ గృహాలు మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయడం జరిగింది. అవి ప్రారంభ దశలో ఉన్నాయి. నన్ను నమ్ముకొని గెలిపించిన ప్రజల ఆశలను అడియాశలు చేయకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తాను అని రంగు సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు.ప్రజలు ఏ సమస్య అయినా నేరుగా వచ్చి సమస్య తెలపాలని కోరారు. దానికి పరిష్కార మార్గం చూపుతానని పేర్కొన్నారు. ఏ సమస్య అయినా ప్రజల కోసం స్పందిస్తానని తెలియజేశారు.

ఎల్.ఎమ్.డి జడ్పీ హైస్కూల్‌లో బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో స్వచ్ఛ పాఠశాల

తిమ్మాపూర్ మండలం జూన్ 13నీలగిరి వార్త:

దేశాభివృద్ధి, సేవా స్వచ్ఛత దిశగా భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాసేవలో 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా , కరీంనగర్ పార్లమెంటు సభ్యులు , కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు శనివారం స్థానిక ఎల్.ఎమ్.డి కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు 'స్వచ్ఛ పాఠశాల' కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చనే ఉద్దేశంతో బిజెపి శ్రేణులు శ్రమదానాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు పరిసరాలను శుభ్రం చేసి, పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ఊడ్చి వేసారు.కేవలం ప్రభుత్వాలపైనే ఆధారపడకుండా, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా శ్రమదానం చేయాలని వారుపిలుపునిచ్చారు .విద్యార్థులు చదువుకునే విద్యాసంస్థలు దేవాలయాలతో సమానం అని. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే విద్యార్థులకు ఏకాగ్రత, మంచి ఆరోగ్యం సిద్ధిస్తాయనీ ,రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని బిజెపి నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా చెప్పారు. ఈ ప్రోగ్రాం లో బీజేవైఎం నాయకులు దురిశెట్టి అజయ్, కుంట మల్ల ప్రేమ్ చంద్, చిందం అంజి, బూడిద శివ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లుల కోసం తెలంగాణ కాంట్రాక్టర్ల 'చలో హైదరాబాద్' మహాసభ..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..

హైదరాబాద్ మాదాపూర్ బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా భవనంలో కాంట్రాక్టర్ల పేండింగ్ బిల్లులు చెల్లించాలని చలో హైదరాబాద్ మహసభను విజయవంతం చేయాలని చలో హైదరాబాద్ మహసభ పోస్టర్ ను ఆవిష్కరించారు..ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంట్రాక్టర్లు మాట్లాడుతూ తెలంగాణవ్యాప్తంగా ఐదు నుంచి కోటి రూపాయల లోపు పనులు చేసే చిన్న తరహా కాంట్రాక్టర్లే అత్యధికంగా ఉన్నారు. పెద్ద పెద్ద బిల్డర్లకు ఆర్థిక వెసులుబాటు ఉన్నప్పటికీ,అప్పులు తెచ్చి పనులు చేసిన మధ్యతరగతి కాంట్రాక్టర్ల పరిస్థితి మాత్రం అత్యంత దయనీయంగా మారిందన్నారు. ఐదేళ్లుగా ఓపిక పట్టాం.ఉన్న ఆస్తులు,ఇళ్లు తాకట్టు పెట్టాం.బ్యాంక్ బ్యాలెన్స్ అంతా శూన్యమైంది.అప్పులు ఇచ్చిన వాళ్లు ఇంటి మీదకు వస్తుంటే.. తలదాచుకోలేక,ఇంటికి వెళ్లలేక రోడ్డున పడ్డాం. ప్రభుత్వం మమ్మల్ని ఎందుకు ఇంత చిన్నచూపు చూస్తోంది?" అని కాంట్రాక్టర్లు కన్నీటిపర్యంతమవుతున్నారు..గత ప్రభుత్వం తమ బిల్లులను పక్కన పెట్టడంతో తీవ్ర నష్టాలు చవిచూశామని,కొత్త ప్రభుత్వమైనా తమను ఆదుకుంటుందని ఆశపడ్డామని.. కానీ ఇక్కడా నిరాశే ఎదురవుతోందని వారు వాపోతున్నారు. రాష్ట్రంలో అన్ని రకాల సంక్షేమ పథకాలకు నిధులు కేటాయిస్తున్న ప్రభుత్వం, రాత్రింబగళ్లు కష్టపడి పనిచేసిన తమ బకాయిలను ఎందుకు చెల్లించడం లేదని నిలదీస్తున్నారు. పెండింగ్ బిల్లులు రాక,అప్పుల బాధ తాళలేక ఇటీవల నాగర్‌కర్నూల్ జిల్లాలో ఒక కాంట్రాక్టర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన వీరి దయనీయ స్థితికి అద్దం పడుతోందనీ ఆవేదన వ్యక్తం చేశారు.

కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన సంతోష్ ముదిరాజ్..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..

ఇటీవల విదేశీ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని నందినగర్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కొండాపూర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సంతోష్ ముదిరాజ్ ఈ సందర్భంగా విదేశీ పర్యటన విజయవంతంగా పూర్తి చేసినందుకు కేటీఆర్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, ప్రజా సమస్యలు మరియు రాబోయే రాజకీయ పరిణామాలపై చర్చించారు.కేసీఆర్ ఆశయాల సాధనకు, కేటీఆర్ నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలతో కలిసి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు .

సాయినగర్‌లో ప్రజా సమస్యలపై గౌతమ్ గౌడ్ పర్యటన

హఫీజ్ పేట్ నీలగిరి వార్త ..

సాయినగర్‌లో వాటర్ వర్క్స్ మేనేజర్ గురునాథ్, ఏఈ ప్రతాప్ , వర్క్ ఇన్‌స్పెక్టర్లు దాస్ , ప్రసాద్ ల తో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్లింగ్ గౌతమ్ గౌడ్ పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీ ప్రజలను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా నీటి సరఫరా మరియు ఇతర ఇబ్బందులపై ప్రజలు వివరించిన సమస్యలను పరిశీలించారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని గౌతమ్ గౌడ్ హామీ ఇచ్చారు.ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో బాల్లింగ్ గౌతమ్ గౌడ్ కి కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు.

సర్పంచ్ లు అభివృద్ధి పై దృష్టి సారించాలి

- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు, జూన్ 13 : సర్పంచ్ లు గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం తాండూర్ పట్టణంలోని శ్రీ కన్వెన్షన్ లో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ (రాజీవీర్స్) పై కాంగ్రెస్ పార్టీ సర్పంచులకు అవగాహన, శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం సర్పంచ్ లకు, నాయకులకు సర్టిఫికెట్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది, తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ పథకం ద్వారా పేదలకు మేలు చేస్తే, బీజేపీ ప్రభుత్వం 12 సంవత్సరాలలో పెద్దలకు మాత్రమే మేలు చేస్తుందన్నారు. మన ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు. మీ గ్రామాల్లో గతంలో అభివృద్ధి చేయలేదు, నేను గెలిచాక ఈ రెండున్నర సంవత్సరాలలో జరిగిన అభివృద్ధికి మీరే ప్రత్యేక సాక్షులు అన్నారు. ఈ రోజుల్లో సర్పంచ్ గా గెలవడం చాలా కష్టంగా మారిందని, పదవి అనేది ఆభరణం కాదు, పదవి అనేది ఒక బాధ్యత అన్నారు. ప్రజలకు సేవ చేసే ఒక అవకాశం అని తెలిపారు. ప్రజలు మిమ్మల్ని నమ్మి అవకాశం ఇచ్చారు, నమ్మకాన్ని నిలబెట్టుకోని, నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో నా పూర్తి సహకారం మీకు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ధారసింగ్ ,మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి ,రాజీవీర్స్ ఇంచార్జి సుభాష్ , ట్రైనర్ లు రాము , సతీష్ , జాఫర్ , కరుణాకర్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు నాగరాజు , మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి , మహిపాల్ గారు, రాజ్ కుమార్ , రాజవర్ధన్ రెడ్డి , ఏఏంసి చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యాప్ వినియోగంపై రైతులకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలి

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రతి ఊరిలో ఆదర్శ రైతులకు శిక్షణ ఇవ్వాలి

వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల సమావేశంలో ఎమ్మెల్యే కీలక సూచనలు

నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్

, వ్యవసాయ రంగంలో ఎరువుల పంపిణీ కోసం ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన డీఏపీ యాప్ విధానంతో రైతులు, ఫెర్టిలైజర్ వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనిపై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో నందిగామ లో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని రైతుల సమస్యలపై గళమెత్తారు.

అవగాహన లేకనే ఎరువుల నిల్వలు:

సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. రైతులు పత్తి, వరి, మొక్కజొన్న తదితర పంటలకు ఎంత మోతాదులో ఎరువులు వాడాలో సరైన శాస్త్రీయ అవగాహన లేకుండా వాడుతున్నారని పేర్కొన్నారు. గతంలో యూరియా దొరకదేమోననే వదంతులతో రైతులు భయాందోళనలకు గురై, పది బస్తాలు అవసరమయ్యే చోట ఇరవై బస్తాలు కొనుగోలు చేసి నిల్వ చేసుకునేవారని గుర్తుచేశారు. ఈ క్రమంలో యూరియా పంపిణీకి యాప్ విధానం తీసుకురావడంతో ఆ సమస్య చాలా వరకు పరిష్కారమైందని ఆయన తెలిపారు.

కొత్త యాప్‌తో సాంకేతిక చిక్కులు:

యూరియా తరహాలోనే ఇప్పుడు పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న డీఏపీ యాప్‌లో అనేక సాంకేతిక లోపాలు (టెక్నికల్ ఎర్రర్స్) తలెత్తుతున్నాయని ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనివల్ల డీలర్లు, రైతులు ఎరువులు తీసుకోలేక తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. రంగారెడ్డి జిల్లా పట్టణ ప్రాంతానికి దగ్గరగా ఉన్నప్పటికీ, సామాన్య రైతులకు స్మార్ట్‌ఫోన్ వినియోగం, యాప్ ద్వారా ఎరువుల వివరాలు నమోదు చేయడంపై ఇంకా పూర్తిస్థాయి అవగాహన రాలేదని స్పష్టం చేశారు. విధానాలు రూపొందించే అధికారుల అంచనాలకు, క్షేత్ర స్థాయిలో సామాన్యులు పడుతున్న ఇబ్బందులకు వ్యత్యాసం ఉందన్నారు.

గ్రామాల్లో ఆదర్శ రైతులకు శిక్షణ:

రాబోయే సీజన్ నాటికి ఈ యాప్ ఇబ్బందులను అధిగమించడానికి వ్యవసాయ అధికారులు దృష్టి సారించాలని ఎమ్మెల్యే శంకర్ సూచించారు. గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి గ్రామం నుంచి ఇద్దరు, ముగ్గురు ఆదర్శ రైతులను ఎంపిక చేసి, వారికి యాప్ వినియోగంపై ముందుగా శిక్షణ ఇస్తే.. వారు ఆయా గ్రామాల్లోని మిగతా రైతులకు ఎరువుల కొనుగోలులో సహాయపడతారని ఆయన అధికారులకు ఓ చక్కటి పరిష్కారాన్ని సూచించారు.

ఈ కీలక సమావేశంలో వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్లు కే. విజయ్ కుమార్, బి. నరసింహారావు, ఏడీఏ లు మాధవి, సత్యంబాబు, ఏడీఎస్ శైలజతో పాటు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏడీఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

కొత్త విద్యా సంవత్సరం: ఉత్సాహభరితమైన ఆరంభం!

నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్

స్కూళ్లు తెరుచుకుంటున్నాయి అంటే అది కేవలం తరగతులు మొదలవ్వడం మాత్రమే కాదు, కొత్త లక్ష్యాలను నిర్దేశించుకోవడం, సరికొత్త విషయాలను నేర్చుకోవడం మరియు ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవడం. ఈ ప్రయాణాన్ని మరింత విజయవంతం చేసుకోవడానికి మనందరి సహకారం చాలా అవసరం.

విద్యార్థులకు సూచనలుక్రమశిక్షణే పునాది:

సమయపాలన పాటించడం అలవాటు చేసుకోండి. స్కూలుకు నిర్ణీత సమయానికి వెళ్లడం, హోంవర్క్ సకాలంలో పూర్తి చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది.

ప్రశ్నించే తత్వం: తరగతి గదిలో సందేహాలు ఉంటే అడగడానికి ఏమాత్రం సంకోచించకండి. "ఎందుకు?", "ఎలా?" అని ప్రశ్నించడమే జ్ఞానానికి మొదటి మెట్టు.

ఆరోగ్యంపై శ్రద్ధ: టీవీ, మొబైల్ ఫోన్‌లకు దూరంగా ఉండి, ఆటలకు సమయం కేటాయించండి. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల మెదడు చురుగ్గా పనిచేస్తుంది.

లక్ష్యాన్ని ఏర్పరచుకోండి: ఈ విద్యా సంవత్సరంలో మీరు ఏమి సాధించాలనుకుంటున్నారో ఒక చిన్న డైరీలో రాసుకోండి.

తల్లిదండ్రులకు సూచనలు

ప్రోత్సాహం ముఖ్యం:

మార్కుల కంటే మీ పిల్లలు కొత్తగా ఏమి నేర్చుకుంటున్నారో దానిపై దృష్టి పెట్టండి. వారిని తోటి పిల్లలతో పోల్చకండి.

సంభాషణ: ప్రతిరోజూ స్కూలు నుండి రాగానే, ఆ రోజు స్కూల్లో జరిగిన విషయాల గురించి వారితో సరదాగా మాట్లాడండి. ఇది వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది.నిద్ర మరియు ఆహారం: పిల్లలకు కనీసం 8 గంటల నిద్ర ఉండేలా చూడండి. అలాగే, జంక్ ఫుడ్‌ను తగ్గించి, ఇంట్లో తయారు చేసిన ఆహారాన్ని అందించండి.ఉపాధ్యాయులతో సమన్వయం: టీచర్లతో తరచుగా టచ్‌లో ఉండండి. మీ పిల్లల ప్రగతిని తెలుసుకోవడం మీ బాధ్యత.

ఉపాధ్యాయులకు సూచనలు

ప్రేరణాత్మక బోధన: విద్యార్థులకు పాఠాలను కేవలం బట్టీ పట్టించడం కాకుండా, వారిలో ఆసక్తిని కలిగించేలా, సృజనాత్మక పద్ధతుల్లో బోధించండి.

అందరినీ ప్రోత్సహించండి: ప్రతి విద్యార్థిలో ఒక ప్రత్యేకత ఉంటుంది. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రోత్సహించండి.

ప్రశాంతమైన వాతావరణం: తరగతి గదిలో స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించండి. విద్యార్థులు మిమ్మల్ని ఒక మార్గదర్శిగా చూసేలా మీ ప్రవర్తన ఉండాలి.

నిరంతర అభ్యాసం:

మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త టెక్నాలజీని, బోధనా పద్ధతులను అందిపుచ్చుకోండి.

ముగింపు మాట:

విద్యా ప్రయాణం అనేది ఒక పరుగుపందెం కాదు, అది ఒక అందమైన అనుభవం. విద్యార్థులు శ్రద్ధగా నేర్చుకుంటే, తల్లిదండ్రులు సహకరిస్తే, ఉపాధ్యాయులు దిశానిర్దేశం చేస్తే.. మన పిల్లల భవిష్యత్తు బంగారుమయం అవుతుంది.?ఈ విద్యా సంవత్సరం అందరికీ శుభప్రదం కావాలని కోరుకుంటున్నాను!నీల రవీందర్సామజిక కార్యకర్త

దొమ్మేరు గ్రామ సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు: కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం గ్రామానికి చెందిన కె.వి.కె. రంగారావు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి కి వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామంలోని పలు ప్రధాన సమస్యలను లెక్టర్ దృష్టికి తీసుకెళ్తూ, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆయన కోరారు. దొమ్మేరు గ్రామంలోని ఎన్సీఎల్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న ఆర్ డ బి రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీనివల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి సమయాల్లో ఈ గుంతలు కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, గ్రామ బస్టాండ్ సమీపంలో నిరంతరం వాహనాల రద్దీ (ట్రాఫిక్) ఎక్కువగా ఉండటం వల్ల ప్రయాణికులు, పాదచారులు రోడ్డు దాటడానికి తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని బస్టాండ్‌కు ఇరువైపులా రెండు వేగనిరోధకాలు (స్పీడ్ బేకర్లు) ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యాలయం సమీపం నుండి సంతపేట మీదుగా కూరగాయల మార్కెట్ వరకు మురుగునీరు సక్రమంగా వెళ్లేందుకు పక్కా కాలువ (డ్రైనేజీ) నిర్మించాల్సి ఉంది. వర్షాకాలంలో 8వ వార్డు ఇంద్రమ్మ కాలనీ ప్రాంతంలో రోడ్లు నీట మునిగి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా డ్రైనేజీ పనులు చేపట్టాలని పంచాయతీ కార్యాలయం సమీపంలో ఉన్న ప్రభుత్వ హైస్కూల్ భవనానికి మరమ్మత్తు పనులు ప్రారంభించి, మధ్యలోనే నిలిపివేశారు. దీనివల్ల పాఠశాల విద్యార్థులు తీవ్ర

ఇబ్బందులు పడుతున్నారు. నిలిచిపోయిన ఈ భవన నిర్మాణ పనులను వెంటనే పునఃప్రారంభించి, పూర్తి చేయాలని కలెక్టర్‌ను కోరారు.

తాళ్లపూడి రోడ్డు, డ్రైనేజీ సమస్యలపై ఎంపీ పురందేశ్వరికి వినతిపత్రం అందజేత

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి రాజమండ్రిలోని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన 'జనతా వారధి' కార్యక్రమంలో తాళ్లపూడి మండల కేంద్రంలోని ప్రధాన రహదారి (మెయిన్ రోడ్డు) అధ్వాన్నంగా మారడంతో పాటు, అక్కడ తీవ్రంగా ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు (ఎంపీ) దగ్గుబాటి పురందేశ్వరికి వినతిపత్రం సమర్పించారు. తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర తాళ్లపూడి బీజేపీ మండల అధ్యక్షుడు ఇండుగుల రామకృష్ణ ఆధ్వర్యంలో నాయకులు ఎంపీని కలిసి స్థానికులు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. మెయిన్ రోడ్డుపై డ్రైనేజీ నీరు నిలిచిపోవడం వల్ల ఎదురవుతున్న సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా, ఆమె సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తిరుమలశెట్టి కృష్ణ, సీనియర్ నాయకురాలు ఇమ్మని అనసూయమ్మ, మహిళా మోర్చా అధ్యక్షురాలు మత్తుకూరి అరుణ, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మల్లెపూడి రాజేష్ పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ మ్యాపింగ్ ధృవీకరణ ప్రక్రియను పరిశీలించిన ఆర్డీవో

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల వివరాల మ్యాపింగ్, ధృవీకరణ ప్రక్రియను కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కె. ఆనందరావు శనివారం కొవ్వూరు పట్టణంలోని పోలింగ్ స్టేషన్లు నెం. 87, 88, 89, 90లలో పరిశీలించారు. కొవ్వూరు మండలంతోగుమ్మి గ్రామంలో ఓటర్ల తో ముఖాముఖి మాట్లాడి వివరాలుతెలుసుతెలుసుకున్నారు

ఈ సందర్భంగా ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ మ్యాపింగ్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, బూత్ లెవల్ అధికారులతో (బీఎల్‌వోలు), రెవెన్యూ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. అనంతరం పలువురు ఓటర్లతో ముఖాముఖిగా మాట్లాడి వారి ఓటరు నమోదు వివరాలు, గతంలో ఎక్కడ ఓటు హక్కు కలిగి ఉన్నారు, ప్రస్తుతం నివాసం ఎక్కడ ఉందనే అంశాలపై వివరాలు సేకరించారు. ఓటర్ల జాబితా సక్రమంగా ఉండేందుకు ప్రతి ఓటరికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించడం అవసరమని ఆర్డీవో పేర్కొన్నారు. ముఖ్యంగా 2002 సంవత్సరం నుండి ఓటు హక్కు ఎక్కడ నమోదు అయి ఉందో, ప్రస్తుతం ఏ ప్రాంతంలో నివసిస్తున్నారో తెలుసుకొని, ప్రస్తుత నివాస ప్రాంతానికి సంబంధించిన పోలింగ్ కేంద్ర పరిధిలోనే ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ విజయవంతం కావడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆయన తెలిపారు. బీఎల్‌వోలు, రెవెన్యూ సిబ్బంది

ఇంటింటికి వెళ్లి సేకరించే వివరాలను ఓటర్లు సక్రమంగా అందించి ఎస్ఐఆర్ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. దుర్గాప్రసాద్, బీఎల్‌వోలు, రెవెన్యూ అధికారులు, గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామాలయం వీధిలో డ్రైనేజీ నిర్మించాలని వేములూరు గ్రామస్తులు ఎంపీకి వినతిపత్రం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధ

కొవ్వూరు రాజమండ్రి బిజెపి కార్యాలయంలో జరిగిన జనతా వారధి కార్యక్రమంలో కొవ్వూరు మండలం, వేములూరు గ్రామంలోని రామాలయం వీధి ప్రజలు. బాదరాల ఉమామహేశ్వరరావు, నక్క గంగ రావు, నక్క రాజ్యం, పూడి రామకృష్ణ పలువురు రాజమండ్రి ఎంపీ ని కలిసి తమ వీధిలో డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం వల్ల గత అనేక సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. ఈ సమస్యను పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదు. ప్రత్యామ్నాయంగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించడంతో, ప్రతి ఇంటి వద్ద వాడుక నీటి పారుదల కోసం గుంతలు నిర్మించుకున్నాము. అయితే అవి తరచూ నిండిపోవడం వల్ల మురుగు నీరు బయటకు చేరి అపరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతోంది. దీని కారణంగా దోమల వ్యాప్తి పెరిగి, చిన్నారులు, వృద్ధులు మరియు మహిళలు తరచూ వైరల్ జ్వరాలు, డెంగ్యూ వంటి వ్యాధుల బారిన పడే ప్రమాదం ఏర్పడుతోంది. అదనంగా, ఇంకుడు గుంతలలోని నీటిని తరచూ తొలగించేందుకు ప్రతి కుటుంబం గణనీయమైన ఆర్థిక భారం భరించాల్సి వస్తోంది. ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం మరియు గ్రామ అభివృద్ధి దృష్ట్యా రామాలయం వీధిలో నూతన డ్రైనేజీ నిర్మాణం అత్యవసర అవసరంగా మారింది. డ్రైనేజీ నిర్మాణానికి సహకరించాలని కోరారు.

మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ శక్తిగా ఎదుగుతోంది

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్, ఎంపీలు డి.కె. అరుణ, రఘునందన్ రావు, ఈటల రాజేందర్, ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఏ.వి.ఎన్. రెడ్డి, కొమురయ్య, అంజిరెడ్డి తదితరులు

షాద్ నగర్ నుంచి బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, అశోక్ గౌడ్ హాజరు

నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై శక్తివంతమైన దేశంగా ఎదుగుతోందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ లోని గాయత్రి గార్డెన్స్‌లో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అధ్యక్షతన నిర్వహించిన మేధావుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్, ఎంపీలు డి.కె. అరుణ, రఘునందన్ రావు, ఈటల రాజేందర్, ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఏ.వి.ఎన్. రెడ్డి, కొమురయ్య, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. షాద్ నగర్ నుంచి బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, అశోక్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం పారదర్శక, అవినీతి రహిత పాలనను అందిస్తోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేక సవాళ్లు ఎదురైనా భారత్ అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. రక్షణ రంగంలో దేశం స్వయం సమృద్ధి సాధించి, దిగుమతుల దేశం నుంచి ఎగుమతుల దేశంగా మారిందన్నారు. రైల్వేలు, జాతీయ రహదారులు, విద్యుదీకరణ, మౌలిక వసతుల అభివృద్ధిలో గణనీయమైన పురోగతి సాధించామని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం గత 12 సంవత్సరాల్లో రూ.12 లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించిందని

వెల్లడించారు. రైతులు, మహిళలు, యువత, పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ సైనికాధికారులు, వివిధ రంగాల మేధావులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వాకర్స్ పంపిణీ

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

తాళ్లపూడి మండలంలో దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం దివ్యాంగులకు ఉచితంగా వాకర్స్‌ను పంపిణీ చేశారు. మండలంలోని అన్నదేవరపేట గ్రామానికి చెందిన చిన్నం సుబ్రహ్మణ్యం, అలాగే గోపవరం గ్రామానికి చెందిన కంకటి జాన్ అనే ఇద్దరు దివ్యాంగులకు ఈ సాయం అందించారు. ఏఎస్ఓ జోడాల వెంకటేశ్వరావు, అంకబాబు, ప్రవీణ్ ల ఆర్థిక,సహకారంతో ఈ వాకర్లను వారికి అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధి జోడాల వెంకట్ మాట్లాడుతూ.. సమాజంలో వెనుకబడిన, శారీరక వైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులను ఆదుకోవడమే ట్రస్ట్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని చెప్పారు దివ్యాంగులకు అవసరమైన జైపూర్ లెగ్స్, కాలిపర్స్, ప్రోస్తటిక్ లెగ్స్ (కృత్రిమ కాళ్లు), వాకర్స్ వంటి పరికరాలు కావలసిన వారు దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్‌ను 9391089381 నంబర్‌పై సంప్రదిస్తే వాటిని పూర్తిగా ఉచితంగా అందిస్తామని జోడాల వెంకట్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ టీమ్ సభ్యులు ప్రత్తిపాటి నాగరాజు, జోడాల వెంకటేశ్వరరావు, రుచిర్, గౌతమ్, రవికుమార్ తదితరులు పాల్గొని దివ్యాంగులకు ధైర్యాన్ని చెప్పారు. లబ్ధిదారులు ట్రస్ట్ సభ్యులకు, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో సీఎం చంద్రబాబు వ్యక్తిగత వైద్యులు డాక్టర్ గురురాజ్ రావు

మంత్రాలయం,జూన్ 13 నీలగిరి వార్త

మంత్రాలయం:ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు వ్యక్తిగత వైద్యులు డాక్టర్ గుర్రాజరావు శనివారం మంత్రాలయం వచ్చారు. వీరికి మంత్రాలయం టిడిపి మండల కన్వీనర్ పన్నగా వెంకటేష్ స్వామి స్వాగతం పలికారు. వీరు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేసి, మంగళహారతి ఇచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. ఆయన వెంట కోసిగి సిఐ మంజూనాథ్, మంత్రాలయం ఎస్సై మల్లికార్జున, టిడిపి నాయకులు వట్టప్ప నరసింహ, సున్నం రామకృష్ణ, రఘు గణికంటి గురురాజ్ తదితరులు ఉన్నారు.

"మన బడి"మన స్వచ్ఛ పాఠశాల

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి (సతీష్)

దేశ ప్రధాని గా 12 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిబండి సంజయ్ సూచన మేరకు నగరంలోని 49వ డివిజన్ రాంనగర్ ప్రభుత్వ పాఠశాల లో "మన బడి మన స్వచ్ఛ పాఠశాల" పాఠశాలలోని తరగతి గదులు మరియు పరిసర ప్రాంతాలను శుభ్రం చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో 49వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మీ – ప్రకాష్ ,48వ డివిజన్ కార్పొరేటర్ కర్రే పద్మ– అనిల్ రావు,22వ కార్పొరేటర్ బండ రమణ రెడ్డి ,47వ డివిజన్ కార్పొరేటర్ గజ రామా – శివరామ్ మరియు బీజేపీ నాయకులు ఉప్పరపెల్లి శ్రీనివాస్,గుండరపు సంపత్,నరోతం రెడ్డి, బ్రహ్మం,ప్రవీణ్, రామ్, సంజీవ్,సంపత్, సంతోష్, కనుకయ్య,అరుణ్,హరీష్,రాజేష్,రమేష్,రాజు,రోమన్ రాజు,వెంకటేష్ ,ప్రవీణ్,కుమార్, మ్యకల కుమార్, వంశీ మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

బావుపేట వద్ద రోడ్డుపై బీజేపీ ధర్నా

బిజెపి మండల అధ్యక్షులు కుంట తిరుపతి హెచ్చరిక

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి (సతీష్)

కరీంనగర్ – కామారెడ్డి ప్రధాన రహదారిపై బావుపేట స్టేజీ వద్ద రోడ్డు పూర్తిగా అధ్వాన్నంగా తయారై, నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిందని ఆరోపిస్తూ శనివారం రోజున కొత్తపల్లి రూరల్ మండల అధ్యక్షులు కుంట తిరుపతి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు కరీంనగర్ .. కామ రెడ్డి ప్రధాన రోడ్డుపై బైఠాయించి భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కుంట తిరుపతి మాట్లాడుతూ ముఖ్యమైన కరీంనగర్ కామారెడ్డి ప్రధాన రహదారి మీదుగా సిరిసిల్ల, వేములవాడ తదితర ప్రాంతాలకు వెళ్ళే ప్రజలు , వాహనదారులు బహు పేట రాగానే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇక్కడి ప్రాంతానికి వందలాది సంఖ్యలో తరలివచ్చే గ్రానైట్ వాహనాల రాకపోక ల కు అనుగుణంగా రోడ్డు నిర్మించకపోవడంతో భారీ గుంతలు ఏర్పడ్డాయన్నారు . ప్రధాన రహదారి మీద ఏర్పడిన భారీ గుంతల కారణంగా , వర్షపు నీరు ఆ గుంతలలో నిలిచి వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోందన్నారు. పూర్తిగా ఇక్కడి ప్రాంతం గుంతలమయమైన రహదారి కావడం వల్ల నిత్యం ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. గత కొంతకాలంగా ఈ ప్రధాన రహదారి పరిస్థితి రోజురోజుకీ అధ్వానంగా మారుతున్న అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ముఖ్యంగా రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు పడటంతో ద్విచక్ర వాహనదారులు, కారు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికే పలువురు ప్రమాదాల బారిన పడి తీవ్రంగా గాయపడ్డారని గుర్తు చేశారు. రాత్రి వేళల్లో ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే నరకం కనిపిస్తోందన్నారు. బావుపేట వద్ద దెబ్బతిన్న రోడ్డుకు తక్షణమే శాశ్వత ప్రాతిపదికన రోడ్డు నిర్మాణ పనులు

చేపట్టాలనీ, పనులు పూర్తయ్యే లోపు ప్రమాదకర గుంతల వద్ద వాహనదారుల రక్షణ కోసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలనీ, కరీంనగర్ – కామారెడ్డి ప్రధాన రహదారి అభివృద్ధికి ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక నిధులు కేటాయించాలనీ ఆయన డిమాండ్ చేశారు. "నిత్యం వందలాది వాహనాలు తిరిగే ఈ ప్రధాన రహదారిని నిర్లక్ష్యం చేయడం వల్లే ఎంతోమంది అమాయకులు ప్రమాదాల బారిన పడుతున్నందున, ప్రభుత్వం. అధికారులు స్పందించి వారం రోజుల్లో రోడ్డు పనులు ప్రారంభించకపోతే, బీజేపీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన చేపడతామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేముల అనిల్ కుమార్, సోమినేని కర్ణాకర్, నేరెళ్ల గంగారం, సోమినేని అజయ్, సటు నవీన్ తదితరులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

మాస శివరాత్రి, శని త్రయోదశి సందర్భంగా శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో శనివారం మాస శివరాత్రి, శని త్రయోదశి, వేసవి సెలవులు, రెండో శనివారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయానికి చేరుకున్న భక్తులు శ్రీ భీమేశ్వర స్వామివారికి కోడెమొక్కులు, తలనీలాల సమర్పణ, అభిషేకాలు, అన్నపూజ, నిత్య కళ్యాణం, చండీ హోమం, కుంకుమ పూజ, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, లింగార్చనలతో పాటు వివిధ పూజా కార్యక్రమాలలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు.శని త్రయోదశి సందర్భంగా భక్తులు స్వామివారికి నువ్వుల నూనె, పాలు, పవిత్ర జలాలతో అభిషేకాలు నిర్వహించి, నవధాన్యాలు, నల్ల వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే నవగ్రహాలు మరియు శనేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని నవగ్రహాలకు ప్రతీకగా భావించే తొమ్మిది చెట్లకు ప్రదక్షిణలు చేసి, శ్రీ ఆంజనేయ స్వామివారికి 11 ప్రదక్షిణలు నిర్వహించి, తిరిగి శ్రీ భీమేశ్వర స్వామివారికి అభిషేకాలు సమర్పించారు.అనంతరం భక్తులు ఆలయ అనుబంధ దేవత అయిన శ్రీ బద్దిపోచమ్మ అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అధికారులకు తగిన సూచనలు చేస్తూ దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు.మాస శివరాత్రి ప్రత్యేక కార్యక్రమాలుమాస శివరాత్రి సందర్భంగా ఉదయం శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు నిర్వహించనున్నారు. సాయంత్రం మహా లింగార్చన కార్యక్రమం వైభవంగా జరగనుంది. రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా ఆలయ అర్చకులు, వేద పండితులు సాయంత్ర మాస శివరాత్రి ప్రాముఖ్యతప్రతి నెల కృష్ణ పక్ష చతుర్దశి తిథిని మాస శివరాత్రిగా ఆచరిస్తారు. ఈ రోజు పరమశివునికి అత్యంత ప్రీతికరమైనదిగా భావిస్తారు. మాస శివరాత్రి రోజున ఉపవాసం ఉండి శివనామస్మరణ, రుద్రాభిషేకం, లింగార్చన, జాగరణ చేయడం ద్వారా పాప విమోచనం కలిగి ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని శైవ సంప్రదాయం చెబుతోంది.శని త్రయోదశి ప్రాముఖ్యతశనివారం రోజున త్రయోదశి తిథి కలిసివచ్చిన రోజును శని త్రయోదశిగా పిలుస్తారు. ఈ రోజు పరమశివుడిని ఆరాధించడం, శనేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం అత్యంత శుభప్రదంగా భావిస్తారు. నువ్వుల నూనెతో దీపారాధన చేయడం, పాలు మరియు జలాలతో అభిషేకం చేయించడం, నవధాన్యాలు,

నల్ల వస్త్రాలు సమర్పించడం ద్వారా శని దోషాలు, గ్రహపీడలు తొలగి శు భఫలితాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. అలాగే నవగ్రహాలకు పూజలు చేయడం, నవగ్రహాలకు ప్రతీకగా భావించే తొమ్మిది చెట్లకు ప్రదక్షిణలు చేయడం, శ్రీ ఆంజనేయ స్వామివారికి 11 ప్రదక్షిణలు చేయడం ద్వారా సకల శుభాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలుగుతాయని పురాణాలు పేర్కొంటున్నాయి. ఈ కారణంగా శని త్రయోదశి రోజున శివాలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

ముఠాలను పెంచి పోషిస్తున్న విద్యాసంస్థలు..?

బీసీ యువజన సంఘం అధ్యక్షులు మాదాసు సంజీవ్ ఆరోపణ

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి(సతీష్)

కరీంనగర్ నగరంలో విద్యాసంస్థలలో నెలకొన్న పోటీ దుష్ట కొన్ని విద్యా సంస్థల చైర్మన్లు కొంతమందిని ముఠాగా ఏర్పరిచి వారికి పోటీ ఇచ్చే కళాశాలపై, పాఠశాలలపై ఫిర్యాదులు చేపించి ఆ యొక్క కళాశాలలను పాఠశాలలను మూసివేసే విధంగా వారితో ఫిర్యాదు చేయించడం ధర్నాలు చేయించడం చేస్తున్నారు. అలాగే ముఠాలను ప్రోత్సహిస్తున్న కళాశాల పాఠశాలలపై ఏదైనా అవినీతి జరిగితే ఏదైనా విద్యార్థి సంఘాలు గాని ఇతర సంఘాలు గాని ఫిర్యాదు చేస్తే ముఠా తోటి బెదిరించి అంతేకాక ఆ యొక్క ఫిర్యాదులను ఉపసంహరించేదాకా వారిని నానా ఇబ్బందులు గురిచేస్తూ అవసరమైతే తప్పుడు కేసులు కూడా పెట్టి ఇబ్బందులు గురి చేస్తున్నారు. కరీంనగర్లో ఒక విద్యా మాఫియా ఉన్నది మెడికల్ మాఫియా కన్నా డేంజర్ గా ఉన్నది ఇలా అన్యాయాలు అక్రమాలు చేసే యజమాన్యాలను ప్రశ్నించాలంటే విద్యార్థి సంఘాలు ఇతర సంఘాలు భయభ్రాంతులకు గురవుతున్నారు ఇలా మూటను అరికట్టాలని దీని కోసం మేధావులందరూ ముందుకు వచ్చి విద్యా వ్యాపారం చేసే మాఫియా పై చర్యలు తీసుకునే విధంగా పోరాటం చేయాలని బీసీ సంఘాలు అనుబంధ సంఘాలు , కుల సంఘాల పక్షాన అందరిని కోరడం జరిగిందని తెలిపారు..

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనది

ఓటు హక్కు ఒక్కరు కూడా కోల్పోకూడదు

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జూన్ 13:

ఓటు హక్కు అత్యంత విలువైనదని, జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూడటమే జిల్లా యంత్రాంగం లక్ష్యమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ లో జర్నలిస్టులకు మంజూరై ప్రింట్ అయిన అక్రిడిటేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అందజేశారు. అంతకుముందు మీడియా ప్రతినిధులతో ప్రత్యేక ఇంటరాక్షన్ నిర్వహించి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం, ప్రత్యామ్నాయ పంటల సాగు తదితర అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 24 సంవత్సరాల తర్వాత ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. 2002 నాటి ఓటరు జాబితాతో ప్రస్తుత ఓటరు జాబితాను మ్యాపింగ్ చేయగా జిల్లాలో సుమారు 80 శాతం ఓటర్లు లింక్ అయ్యారని తెలిపారు. ఈ మ్యాపింగ్‌లో సుమారు 30 శాతం అనామలీలు గుర్తించబడగా, వాటన్నింటినీ క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించి ధృవీకరిస్తామని చెప్పారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి ఓటరు నుంచి ఎన్యూమరేషన్ ఫారాలను స్వీకరిస్తారని తెలిపారు. మ్యాపింగ్ అయిన ఓటర్లు కూడా తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలని సూచించారు. ఫారం సమర్పించని పక్షంలో ఓటరు హక్కు కోల్పోయే అవకాశం ఉండవచ్చని, అందు వల్ల ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బీఎల్‌వోకు ఫారం అందించాలన్నారుమ్యాపింగ్ కాని ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారంతో పాటు ఎన్నికల

సంఘం ఆమోదించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాలని తెలిపారు. 1987 జూలై 1కు ముందు భారతదేశంలో జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన ఆధార పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని తెలిపారు. 1987 జూలై 1 నుంచి 2004 డిసెంబర్ 2 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తండ్రి లేదా తల్లి ఎవరి అయినా ఒకరి జనన లేదా గుర్తింపు పత్రం సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. 2004 డిసెంబర్ 2 తర్వాత జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తండ్రి, తల్లి ఇద్దరి పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని వివరించారు.ఈ సందర్భంగా రైతు అంశాలపై స్పందిస్తూ, ఈ సీజన్‌లో వరి సాగు విస్తీర్ణాన్ని కొంత మేర తగ్గిస్తూ ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని, ముఖ్యంగా కాలువల టెయిల్ ఎండ్ ప్రాంతాలు, బోర్‌వెల్ ఆధారిత గ్రామాల్లో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనత పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి లో స్వచ్ భారత్ కార్యక్రమం

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం..

భారతీయ జనత పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి లో స్వచ్ భారత్ కార్యక్రమం లో భాగంగా భక్త రామదాసు మందిరం బజారు లో ప్లాస్టిక్ వ్యర్థలను తొలగించి బజారు లో ఉన్న చెత్త చేదారం తొలగించడం జరిగింది భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంన పల్లెలు, గ్రామీణ ప్రాంతాలలో పరిశుభ్రగా ఉంచాలని గ్రామాలలో శుభ్రంగా ఉండటం వలన అంటూ వ్యాధులకు దూరంగా ఉంటారని సీజన్ వ్యాధులు రాకుండా పరిసరాలు పరిశుభ్రతగా ఉండాలని ప్రధానమంత్రి ప్రజలను కోరటం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు నున్నా రవికుమార్, మండల ప్రధానకార్యదర్శి మల్లెబోయిన గోవిందరవు, మండల అధికార ప్రతినిధి, సూరేపల్లి జ్ఞానరత్నం, మహిళా మోర్చా అధ్యక్షురాలు కందరబోయిన వెంకటరమణ, పుట్టా సత్యనారాయణ, ఎలిగేటి గిరి, పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి, దేశబోయిన వేణుబాబు, ఎలిగేటి వెంకటేష్,అల్లు కృష్ణరావు, పోతనబోయిన శేషగిరి తదితరులు పాల్గొన్నారు

దుబ్బ శ్రీనివాస్ ను పరామర్శించిన.

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.

వరంగల్ బ్యూరో నిలగిరి వార్త

నగరంలోని కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ ను శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. శ్రీనివాస్ తల్లి దుబ్బ వీరలక్ష్మి ఇటీవల మృతి చెందగా శనివారం ఎర్రబెల్లి దయాకర్ రావు కాశిబుగ్గ వివేకానంద కాలనీలోని శ్రీనివాస్ నివాసానికి చేరుకొని వీరలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శ్రీనివాస్ ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో పర్వతగిరి సొసైటీ చైర్మన్ మనోజ్ గౌడ్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల యాదగిరి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కేతిరి రాజశేఖర్ పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షుడు రాజేశ్వర రావు 14 డివిజన్ నాయకులు పత్రి సుభాష్, పత్రి రాజా పోషాలు, పొడిశెట్టి అశోక చారి, కటకనోజు వీరాచారి, పొన్నం ప్రభాకర్, మండల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య ఆధ్వర్యంలో.

కాంగ్రెస్ కార్యకర్తకు ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ శ్రేణులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ తూర్పు 13 వ డివిజన్ ఇనుగాల బాబు సతీమణి మరణించిన సందర్భంగా శనివారం జ్ఞాపకార్థ కూటమి కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ప్రస్తుత ఎం. ఎల్. సీ. బస్వారాజు సారయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ –వరదరాజేశ్వర్ రావు,టీ పి సి సి డెలికేట్ మెంబర్ నల్గొండ రమేష్ సారద్యం లో కాంగ్రెస్ వరంగల్ తూర్పు సీనియర్ నాయకులు అంతా కలిసి 1,10,000/– రూపాయలు ఆర్థిక సహాయం ఇనుగాల బాబు కుటుంబానికి అందించారు, కాగా ఇనుగాల బాబు కుటుంబానికి ఏ ఆపద వచ్చిన, వాళ్ళ కూతురు చదువు విషయం లో కూడా సహాయ, సహకారాలు అందిస్థానని బస్వరాజు సారయ్య అబయమిచ్చాడు, భవిష్యత్ లో ఏ పరిస్థితి లోనైనా కాంగ్రెస్ పార్టీ అండ గా ఉంటుందని ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు, ఈరోజు కార్యక్రమం లో వరంగల్ తూర్పు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారని బస్వరాజు సారయ్య తెలియజేశారు.

బి సి (డి) లో ఉన్న ముదిరాజులను బి సి (ఏ) లో చేర్చటం అన్యాయం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బి సి (డి) లో ఉన్న ముదిరాజ్ కులాన్ని బి సి (ఏ) లో చేర్చటం అన్యాయమని తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర (బెస్త)సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పాక ఓం ప్రకాష్, ప్రధాన కార్యదర్శి పాక వెంకటేశ్వర్లు, నగర అధ్యక్షులు, తత్తరి లక్ష్మణ్ అన్నారు.ఈ సందర్భంగా ప్రదేశ్ గంగపుత్ర (బెస్త) సంఘం వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఏకశిలా పార్క్ జయశంకర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి బి సి కమిషన్ చైర్మన్ ను కలిసి ముదిరాజ్ లను బి సి డి నుండి బి సి ఏ లో చేర్చాలని మెమోరాండం ఇవ్వడం సరికాదని, ఇది వారి మంత్రి హోదాను దుర్వినియోగం చేయడమేనని అన్నారు.దీనివల్ల బి సి ఏ లో ఉన్న 68 కులాలకు అన్యాయం చేయడమేనని అన్నారు.ముదిరాజ్ ల వృత్తి కేవలం పండ్లు తోటలు నిర్వహణ, అమ్మడం మాత్రమేనని కానీ గత కొంత కాలంగా ముదిరాజ్ లు చేపల వృత్తి చేస్తుండటం,సొసైటీ లో డామినేషన్ చేయడం వల్ల అనేకమంది గంగపుతులు (బెస్త) రోడ్డున పడ్డారని అన్నారు.ముదిరాజ్ లను బి సి ఏ లో చేర్చడం వల్ల 68 బి సి ఏ కులాలకు రిజర్వేషన్,అన్ని రంగాల్లో లో అన్యాయం జరుగుతుందని అన్నారు.ఇప్పటికైనా సి ఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీహరి ఇలాంటి ఆలోచన ను విరమించుకోవాలని అన్నారు. లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీ సీ ఏ కులాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళన, నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ప్రదేశ్ గంగపుత్ర సంఘం(బెస్త) నాయకులు ప్రొఫెసర్ డాక్టర్ గోపు సుధాకర్, పద్మ మహిపాల్, పొక్కుల కృష్ణమూర్తి, పాత్కాల రమేష్, జిల్లా,నగర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

మహిళల కోసం మహిళలతో,మహిళల ఆర్థిక అభివృద్ధికి ఏర్పడినది పరకాల ఇందిరా మహిళా డైరీ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

శనివారం హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు పరకాల ఇందిరా మహిళా డైరీ కార్యవర్గ సమావేశాన్ని అధికారితో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డైరీ ఆవశ్యకత, నిర్మాణం యజమాని బాధ్యతలు పాల ఉత్పత్తి,పాల మార్కెటింగ్ పై అవగాహన కల్పించడమే కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.ప్రాథమిక సొసైటీలోనా సభ్యత్వం నమోదు పెంపు,దామెర లో దాదాపు 10 ఎకరాల భూమి కేటాయించామని,తదితర అంశాలపై చర్చించారు.అలాగే ఈ డైరీ ఏర్పాటుకు రాష్ట్ర, యంత్రాంగ కృషి ఎంతో ఉందన్నారు.నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన ఆడబిడ్డల రుణం తీర్చుకునేందుకు పరకాల ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు చేస్తున్నామన్నారు.ప్రభుత్వ సహకారంతో అధికారుల కృషితో, రాజకీయాలకు అతీతంగా పరకాల డైరీనీ అభివృద్ధి చేసుకుందాం అని,ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడాలంటే పాడి పరిశ్రమలు అభివృద్ధి చేసుకోవాలన్నారు.ఇది కేవలం ఒక ఆర్థికపరమైన వ్యాపారం మాత్రమే కాదు, ప్రజల జీవితాల్లో వెలుగు నింపే మహా యజ్ఞం అని, ఈ యజ్ఞంలో పరకాల నియోజకవర్గం ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.త్వరలో గ్రామాలలలో పాల సేకరణ చేపట్టాలని,సబ్సిడీ ద్వారా గేదెలు కొనుగోలు, దాన,గడ్డి సేకరణ చేపట్టాలని అన్నారు.5 సంవత్సరాలు నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ తో ఒప్పందం జరిగిందని అన్నారు.

యజ్ఞంలా రామప్రభు ఆధ్వర్యంలో ఏడవ శనివారం అన్నదానం..

మియాపూర్ నీలగిరి వార్త ..

అన్నదానం మహాదానం" అనే స్ఫూర్తితో అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో ఏడవ శనివారం మియా పూర్ లో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా వందలాది మంది ప్రజలకు అన్నదానం నిర్వహించి వారి ఆకలిని తీర్చడం ఎంతో ఆనందంగా ఉందని అట్టేపల్లి పురుషోత్తం తెలిపారు. సమాజ సేవే లక్ష్యంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీరాములు, అజయ్, వినీత్, కరుణాకర్, శివయ్య, సతీష్, రాంచరణ్, నాగేష్,రామబాణం, వసంత, సౌఖ్య, శోభారాణి, కల్పన, కవిత, జ్యోతి, అరుణ, భావన, అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, ఎ.ఆర్.పీ టీమ్ సభ్యులు , మీడియా మిత్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సకల రంగాల్లో బీసీల వాటా బీసీలకు వచ్చేదాకా కేంద్రంపై ఒత్తిడి పెంచాలి.

తాటిపాముల వెంకట్రాములు రాష్ట్ర అధ్యక్షుడు బిసి హక్కుల సాధన సమితి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

బీసీల జనాభా నిష్పత్తి ప్రకారము విద్య ఉద్యోగ స్థానిక సంస్థలలో చట్టసభలలో బడ్జెట్లో వాటా ఇచ్చేందుకు రాబోయే జనరల్ ఎలక్షన్లలోపు రాజ్యాంగ సవరణ చేసి బిల్లు ఆమోదింప చేసుకునే వరకు బీసీలు విశ్రమించకుండా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. శివనగర్ తమ్మెర భవన్ లో ఓర్సు రాజు అధ్యక్షతన జరిగిన బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు మాట్లాడుతూ దశాబ్దాల తరబడి బీసీలకు విద్యా ఉద్యోగ చట్టసభలలో రిజర్వేషన్లు లేకుండా అగ్రవర్ణాల పెట్టుబడిదారీ పాలకులు మోసం చేస్తూనేఉన్నారన్నారు. ఎస్సీ ఎస్టీలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు అందుతుండగా, బీసీలకు రిజర్వేషన్ ఇవ్వడానికి కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు సుముఖంగా లేవన్నారు 1992లో బీపీ సింగ్ ప్రభుత్వం మండల కమిషన్ సిఫారసులను అమలు చేయడానికి ముందుకు రాగానే ప్రత్యక్షంగా బిజెపి పరోక్షంగా కాంగ్రెస్ పార్టీలు బిసి రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ కోర్టులలో కేసులు వేస్తూ పెద్ద ఎత్తున ఆందోళనలకు తెగబడ్డారన్నారు. మండల కమిషన్ సిఫారసులకు వ్యతిరేకంగా బిజెపి కమాండల్ ఉద్యమాన్ని ముందుకు తెచ్చి బీసీలను ఐక్యం కాకుండా గందరగోల పరిచిందన్నారు.పైగా 2019 లో అగ్రవర్ణాల పేదల పేరుతో అగ్రవర్ణాలు అడగకుండానే ఎలాంటి గణన చేయకుండానే పది శాతం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చి బిజెపి మోడీ ప్రభుత్వం బీసీల వ్యతిరేకతను అగ్రవర్ణాల పక్షపాతిగా ఋజువు చేసుకొన్నదన్నారు.జనాభా లెక్కల తో పాటు కుల జన గణన చేపట్టి బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని అతి కష్టం మీద బిజెపి చెబుతున్నదని, ఈ జనాభా లెక్కలను మళ్లీ పార్లమెంటు ఎన్నికల దాకా సాగదీసి జనాభా లెక్కలలో బీసీల లెక్కలు తేలాయని కానీ జనరల్ ఎలక్షన్స్ తర్వాత బిల్లు తీసుకువస్తామని బిజెపి చెప్పే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ఇదే నిజమైతే బీసీలకు మరోసారి తీవ్రమైన దగా మోసం అన్యాయం జరుగుతుందన్నారు. అందుకే రాబోయే జనరల్ ఎలక్షన్స్ కు ముందుగానే పార్లమెంటులో బీసీలకు బిల్లు తీసుకురావాలని అందుకోసం బీసీలంతా రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా బీసీ హక్కుల సాధనకు ఉద్యమించాలని అన్నారు. సమావేశంలో పాల్గొన్న వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో అన్ని మండలాలలో బీసీ హక్కుల సాధన సమితిని నిర్మాణం చేయడానికి జులై 15వ తారీకు లోపు మండల కమిటీలను నిర్మాణం చేసి ఆగస్టు 23, 24 తేదీలలో నర్సంపేట పట్టణంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా మహాసభను నిర్వహించాలని ప్రతిపాదించగా సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించిందన్నారు. సమావేశంలో గౌరవ అతిథులుగా పాల్గొన్న వరంగల్ జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి సహాయ కార్యదర్శి షేక్ బాష్మియా పనాస ప్రసాదులు మాట్లాడుతూ బీసీల హక్కుల సాధన కోసం బీసీలు చేసే ఉద్యమాలకు భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని రాబోయే రోజుల్లో బీసీలు అన్ని రంగాలలో కీలకం కానున్నారని అన్నారు. నూటికి 60 శాతం గా ఉన్న బీసీలు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో ఇంకా వెనుకబాటుతనానికి గురవుతున్నారు. సకల రంగాలలో బీసీల వాటా బీసీలకు దక్కినప్పుడే సామాజిక న్యాయం లభిస్తుందని అందుకోసం సిపిఐ కట్టుబడి ఉందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సమితి నాయకులు ఆరెల్లి ప్రభాకర్ చంద్రశేఖర్ జగదీష్ బొడ్డుపల్లి సాయిలు మౌటమ్ కుమారస్వామి ఓదెల రవి కొనకటి రమేష్ నూటెంకి మొగిళి భూస కుమారస్వామి శైలజ అడ్డగట్ల యువరాజు కమ్మల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No:

శ్రీ జగద్గురు పుష్పగిరి శంకర ఆచార్య మహాసంస్థాన పీఠాధిశ్వరులు.

జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిశ్వరులు శ్రీ శ్రీ అభినవోదన్డ భార్గ స్వామి ఆధ్వర్యంలో.

ఈనెల 17న శ్రీ భద్రకాళి అమ్మవారి దేవాలయం ఆవరణలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

దక్షిణ భారత దేశంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో స్వయంవ్యక్తమైన శ్రీ భద్రకాళీ దేవస్థానం దక్షిణాచార శాక్త్యాద్వైత సంప్రదాయ పద్ధతిలో వైదికాగమానికి అధారిటీగా చెప్పుకుంటారు. మనుష్య జన్మకు ప్రధానమైనది తాను తరిస్తూ పరులను తరింపజేయాలి, ఇందుకు దైవానుగ్రహం కావాలి. ఆత్మోద్ధరణకు అంటే తనను తాను ఉద్ధరించుకోవడానికి ఇంట్లో దేవతార్చన చేయాలి దానిని ఆత్మర్థపూజ అంటారు. ఆత్మార్థ స్థానం తన ఇల్లు. ఆ తరువాత తనతో పాటు ఈ లోకమంతా క్షేమంగా ఉండాలి అని భగవంతుడిని ప్రార్థించాలి. దానికి స్థానం దేవాలయం. ఆలయంలో చేసే పూజను పరార్థ పూజ అంటారు. మనిషికి రెండు ప్రధానమైనవే అవి ఒకటి ఆత్మార్థ పూజ, రెండవది పరార్థపూజ. ఈ పూజలు ఎలా చేయాలి అని చెప్పేవి ఆగమశాస్త్రాలు. ఈ ఆగమ శాస్త్రాలు జ్ఞానయోగక్రియాచర్య పాదాలు అని నాలుగు పాదాలుగా ఉంటాయి. పరార్థ పూజకు స్థానమైన ఈ ఆలయ నిర్మాణం ఎలా ఉండాలి అని చెప్పేది ఆగమ శిల్పశాస్త్రములు. ఈ ఆలయ నిర్మాణం అనేది మూడు దశలుగా ఉంటుంది. కర్షణాది ప్రతిష్టాంతం, ప్రతిష్ఠాది ఉత్సవాంతం, ఉత్సవాది ప్రాయశ్చిత్తాంతం. భూమిని త్రవ్వి ఆలయం నిర్మాణం పూర్తి చేసి మూర్తి ప్రతిష్ఠ చేయడం మొదటి దశ. కొన్ని స్వయం వ్యక్తమైన మూర్తులుంటాయి. వాటికి ఆగమ శిల్పశాస్త్రం ప్రకారం దేవాలయం కడతారు. వాటిని స్వయంభూ దేవాలయాలుగా పేర్కొంటారు. ప్రతిష్ఠ అయినది మొదలుకొని ఉత్సవాంతం రెండవ దశ. అంటే నిత్యాహ్నికం (నిత్య ధూప, దీప, నైవేద్యాలు) తో పాటు నిత్యోత్సవ పక్షోత్సవ, మాసోత్సవ, సంవత్సరోత్సవాదులు జరుపడం ప్రతిష్ఠాది ఉత్సవాంతం అని అంటారు. ఇది రెండవ దశ. ఈ నందర్భంలో ఏడు రోజులకు పైబడి చేసే ఏ ఉత్సవానికైనా ముందుగా ధ్వజారోహణం జరుపాలి. ఈ ధ్వజారోహణం ధ్వజస్తంభం పైనే జరుపుతారు. ఏడు రోజుల కంటే తక్కువగా జరిపబడే ఉత్సవాలకు ధ్వజారోహణం అవసరం ఉండదు. కానీ ఆ ఉత్సవాలు జరుపబడాలన్నా శాశ్వత ధ్వజస్తంభం మాత్రం తప్పనిసరిగా ఉండాలి. ఈ ధ్వజస్తంభ దర్శనం కూడా భక్తులకు బహుముఖ ప్రయోజనాలు కల్పిస్తుంది. ఈ ధ్వజస్తంభంలో మూడు ప్రధానమైన భాగాలు ఉంటాయి. భూమిలో ఉండే భాగం చతురస్రంగా ఉంటుంది. దీన్ని బ్రహ్మభాగం అంటారు. పీఠంలో ఉండే భాగం ఎనిమిది భాగములుగా ఉంటుంది. ఇది విష్ణు భాగం. ఆ పైన ఉండే భాగం గుండ్రగా ఉంటుంది. అది రుద్రభాగంగా చెపుతారు. అంటే ఈ ధ్వజస్తంభం త్రిమూర్త్యాత్మమైనది. ఈ ధ్వజస్తంభాన్ని భూమిలో కూర్మశిలపై ఆధార పీఠాన్ని ఉంచి భూమిలో కూర్మశిల ప్రతిష్ఠ చేసి దానిపై గల ఆధార పీఠంలో నిలబెడతారు. ఈ కూర్మశిల భక్తులకు తెలిసీ తెలియక అశుచి కలిగివున్న భక్తులు ఆలయంలో ప్రవేశిస్తే అట్టి భక్తుల వల్ల ఆలయం అపవిత్రం కాకుండా పవిత్రంగా ఉంచేది ఈ కూర్మ శిల, తద్వారా ఆలయం ఎప్పుడు పవిత్రంగా ఉంటుంది. ధ్వజస్తంభానికి మేఖలాలు ఉంటాయి. ఆ మేఖలాలకు చిరుఘంటలు ఉంటాయి. ఆ ఘంటల సవ్వడికి అసురీ శక్తులు ఆ ప్రాంతాన్ని విడిచి దూరంగా వెళ్ళిపోతాయి. అంతే కాకుండా ఆ సవ్వడి భక్తులను పునీతులను చేస్తుంది. ఇత్యాది అనేకమైన ప్రయోజనాలను ఆలయ సందర్శన సందర్భంలో ధ్వజస్తంభం భక్తులకు అనేక విధములైన దైవికమైన ప్రయోజనాలను కలిగిస్తుంది. ఈ ధ్వజస్తంభం. ప్రస్తుతమున్న ధ్వజస్తంభం శిథిలం కావడం వల్ల ఆ శిథిలమైన ధ్వజస్తంభాన్ని తొలగించి శాశ్వత ధ్వజస్తంభం ఆలయ ధర్మకర్తలు భద్రాచలం అడవుల నుండి నాణ్యమైన ధృడమైన స్తంభాన్ని ఖరీదు చేసి ఆలయానికి తీసుకువచ్చారు. సుమారు దాదాపు ఏడు లక్షల రూపాయల వరకు ఈ స్తంభం గుడికి రావడానికి వెచ్చించడం జరిగినది. ఈ ఖర్చంతా ఆలయ ధర్మకర్త

శ్రీ జారతి వెంకటేశ్వర్లు వారి బంధువులు శ్రీ గోపాల నవీన్ రాజ్ సోదరులు భరించారు. ఈ ధ్వజస్తంభానికి ముందు భలిపీఠం దాని ముందు అమ్మవారి వాహనం ఉంటుంది. ఇదే వాహన చిహ్నం పంచలోహాలతో చేసినది ధ్వజస్తంభ శిఖరాగ్రంలో ఉంటుంది. లేదా దానికి ప్రత్యామ్నాయంగా ఒక కలశాన్ని ఉంచుతారు. ఈ ధ్వజస్తంభ ప్రతిష్ఠ 2026వ సంవత్సరం జూన్ 17వ తారీకు ఉదయం గం।। 08-36ని।।లకు కర్కాటక లగ్నంలో శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధీశ్వరులు శ్రీ శ్రీ అభినవోదన్డ విద్యాశంకర భారతీ స్వామివారి కరకమలములచే జరుపబడుచున్నది. తెలంగాణా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ వరంగల్ పశ్చిమ నియోజక వర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అనేక మంది ప్రముఖులు వేలాదిగా ఆలయానికి విచ్చేసే భక్తుల సమక్షమున ఈ క్రతువు నిర్వహింపబడుతోంది. ప్రతిష్టా సందర్భంలో ఈ ధ్వజస్తంభాన్ని లేపుతున్నపుడు దర్శించడం జీవుడు జన్మజన్మాంతర ప్రాప్తమైన పాపముల నుండి విముక్తుడై శాశ్వతమైన పుణ్యప్రాప్తిని పొందుతాడని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు.

ఈ సందర్భంగా పల్లెటూర్లలో, పట్టణాలలో మహానగరాలలో ఆలయాలలో జరుపబడే ధ్వజస్తంభ ప్రతిష్ఠ దర్శించడానికి దేశదేశాల నుండి ప్రజలు తమతమ గ్రామాలకు తిరిగి వస్తారు. అత్తవారింట్లో ఉన్న తమతమ ఆడపడచులను పిలిపించుకొని కొత్త భూషణాదులతో సత్కరిస్తారు. ఈ సందర్భంగా ముక్కోటి దేవతలు ఆ దేవాలయానికి చేరతారు. ఇట్లా అనేకమైన పుణ్యప్రాప్తి కలిగించేది ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ. ఈ కార్యక్రమాన్ని మూడు రోజులు జరుపుతారు. ఈ కార్యక్రమానికి రెండు రోజుల ముందుగా ప్రతిష్ఠాయాగాన్ని ఈ నెల 15 తేది సోమవారం రోజున ప్రారంభిస్తున్నారు. ఆనాడు జలాదివాసం, ఆ మరునుటి రోజు ధాన్యాదివాసం, ఫలపుష్పపంచశయ్యాది వానములు జరుపుతారు. వేదఘోషలతో, నా వ ౦ స ౦ కో ౦్త న వ ౦ ౦ ల తో ఆగమోక్తక్రియాకలాపములతో జరుపబడే ఈ ధ్వజస్తంభ ప్రతిష్ఠ మానవ జీవితంలో ఒక మరుపురాని పవిత్రమైన మహదానందాన్ని ప్రజలకు కలిగిస్తుంది. కావున భక్తులు యావన్మంది ఈ కార్యక్రమంలో పాల్గొని యదోచితంగా పాల్గొని అణ్వయించ ప్రార్థన.

వర్షాకాలం వరద ముప్పు నుండి పెరికవాడను కాపాడాలి.

ముస్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి పెరికవాడ బలవ్వాలా?

వర్షాకాలం ముప్పు నుండి కాలనీని కాపాడకుంటే ముస్సిపల్ కార్పొరేషన్ ముట్టడిస్తాం.

బిజెపి జిల్లా నాయకుల మెంగని నరేష్ డిమాండ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లోతట్టు ప్రాంతమైన పెరికవాడను రానున్న వర్షాకాలం వరద ముప్పు నుండి కాపాడటానికి మున్సిపల్ అధికారులు, ప్రభుత్వం తక్షణమే యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా నాయకులు మెంగని నరేష్ డిమాండ్ చేశారు. ఈరోజు పెరికవాడ ప్రాంతంలో బిజెపి నాయకులు స్థానిక ప్రజలతో కలిసి పర్యటించి, అక్కడి డ్రైనేజీ వ్యవస్థను, నాలాల పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలం వస్తే పెరికవాడ ప్రజలు వరద భయంతో అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపాటి వర్షానికే ఇక్కడి డ్రైనేజీలు, నాలాలు ఉప్పొంగి ఇళ్లలోకి మురుగునీరు చేరుతోందని, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు.పెరికవాడ పరిసర ప్రాంతాల్లోని ప్రధాన నాలాల్లో పూడికతీత పనులను వర్షాకాలం ప్రారంభం కాకముందే తక్షణమే పూర్తి చేయాలి.ఈ ప్రాంతంలో వరద నీరు సజావుగా సాగిపోయేలా శాశ్వత డ్రైనేజీ రిటైనింగ్ గోడల నిర్మాణాన్ని చేపట్టాలి.గతంలో పాలకులు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేరలేదని, అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలు, ఆస్తులు పణంగా పెట్టాల్సి వస్తోందని నరేష్ హెచ్చరించారు. ఈసారి వర్షాలకు పెరికవాడలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించినా దానికి మున్సిపల్ అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ అధికారులు స్పందించి పెరికవాడను వరద ముప్పు నుండి కాపాడాలని, లేనిపక్షంలో బిజెపి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో బాధితులతో కలిసి పెద్ద ఎత్తున మున్సిపల్ ఆఫీస్ ముట్టడిస్తామని బిజెపి నాయకులు హెచ్చరించారు.

కరీంనగర్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం

కరీంనగర్ జూన్ 13నీలగిరి వార్త

మంచిర్యాల జిల్లా పర్యటనకు వెళ్తూ మార్గమధ్యంలో కరీంనగర్ చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జిల్లా అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో కొద్దిసేపు బస చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తదితర ఉన్నతాధికారులు సమావేశమై జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల అమలుపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని భట్టి విక్రమార్క సూచించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు, ఆర్డీవో షర్మిల, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

హుజురాబాద్ గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డా... వొడితల ప్రణవ్...

- హరీష్ రావు వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన ప్రణవ్..
- ప్రభుత్వం అధికారంలో ఉండి ఎమ్మెల్సీ,విప్ గా ఉన్నప్పుడే కౌశిక్ రెడ్డి ఏం చేయలే.
- కౌశిక్ రెడ్డి రాజీనామా చేసి రా అప్పుడు తెలుస్తుంది నీ సత్తా ఏంటో మా సత్తా ఏంటో...
- ఉప ఎన్నికల్లో ఇచ్చిన ప్రొసీడింగ్స్ కు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు నిధులు కేటాయించలేదు.
- అభివృద్ధి ఓర్వలేక కాంగ్రెస్ పై నిందలు.
- సర్ పై హుజూరాబాద్ లో బీఎల్ఏ లకు ప్రత్యేక అవగాహన సదస్సు..

హుజురాబాద్ రూరల్, జూన్ 13

నీలగిరి వార్త

బై ఎలక్షన్ తర్వాత హుజురాబాద్ అభివృద్ధికి ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం రూపాయి కూడా కేటాయించలేదని, ఇక్కడున్న కౌశిక్ రెడ్డి పిచ్చి లేసినట్టు ప్రవర్తిస్తునాడే తప్ప అభివృద్ధి గురించి ఏనాడు మాట్లాడలేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం రోజున హుజురాబాద్ పట్టణంలో ప్రతాప సాయి గార్డెన్ లో సర్ పై బిఎల్ఏ లకు అవగాహన సదస్సు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అధ్యక్షతన ముఖ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం,సుడా చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ సర్ పై జాగ్రత్తగా ఉండాలని, ఓటరు నమోదు జాబితా తొలగించే, జతచేర్చే క్రమంలో అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలకు సూచించారు. హుజురాబాద్ ఇకపై కాంగ్రెస్ అడ్డా అని దానికి ఉదాహరణ హుజురాబాద్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగిరిందని, సర్పంచుల స్థానంలో మొదటి స్థానం, ఎంపీలో,ఎమ్మెల్సీ లో ముందు స్థానంలో ఉన్నామని ఇకపై హుజురాబాద్ లో ఏ ఎన్నిక వచ్చినా కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని,వడ్ల,మక్కల కొనుగోలుపై అబద్దాలు చెప్పారని జమ్మికుంట మార్కెట్ లో సుమారు లక్ష క్వింటాళ్ల పై చిలుకు మక్కలు కొనుగోలు చేశామని, చివరి గింజ వరకూ కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేశామని ఇది మా ప్రభుత్వ పనితీరు అని అన్నారు.కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా ఏం పని చేశాడో,ఎన్ని నిధులు తీసుకొచ్చావో చెప్పే దమ్ము ఉందా అని ప్రశ్నించారు.కనీసం ఉప ఎన్నికల్లో ఇచ్చిన పనులు,ప్రొసీడింగ్స్ కూడా పూర్తి చేయలేదని ఉప ఎన్నిక తర్వాత 2న్నర సంవత్సరాల్లో వారి ప్రభుత్వమే ఉంది అయిన వారు ఇక్కడ అభివృద్ధికి నిధులు మంజూరు చేపించలేదని,ఎమ్మెల్సీగా,విప్ గా,ఎమ్మెల్యేగా హుజురాబాద్ అభివృద్ధికి తట్టెడు మట్టి కౌశిక్ రెడ్డి తీయలేదని మండిపడ్డారు.బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతులను ఆదుకున్నామని 10 సంవత్సరంలో చేసిన

రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒకే సంవత్సరంలో చేశామని అన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నీళ్లు మాయం,నిధులు మాయం,అప్పుల కుప్పగా చేశారని 2 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో రైతు సంక్షేమం,అభివృద్ధి కాంక్షించినదని అన్నారు.ఉనికి కాపాడుకోవడం కోసమే మాట్లాడుతున్నారు తప్ప ప్రజల్లో ప్రజాబలం బిఆర్ఎస్ కి లేదని అన్నారు.రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు.రాజకీయాల కోసమే దళిత సోదరులను వాడుకున్నారని గత ప్రభుత్వం 2 ఏళుఇవ్వలేదని ప్రశ్నిం చారు. కౌశిక్ రెడ్డినీ ప్రజలు తిరస్కరి స్తున్నారని కాంగ్రెస్ పార్టీని ఆదరి స్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, వైస్ చైర్ పర్సన్ అంజలి, కౌన్సిలర్లు,వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ లు,డైరెక్టర్లు,వివిధ గ్రామాల సర్పంచులు, దేవాలయ చైర్మెన్ లు,అన్ని మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మహిళా అధ్యకురాల్లు,జిల్లా ఉపాధ్యక్షులు,ప్రధాన కార్య దర్శులు, మైనారిటీ నాయకులు, సేవాదళ్, బ్లాక్ కాంగ్రెస్,అనుబంధ సంఘాలు,యువజన కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా ఇంచార్జీలు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు హుజూరాబాద్ కు ఎందుకు ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వలేదు? బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు హరీష్ రావు ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో హుజురాబాద్ కు ఎందుకు ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వలేదని ప్రశ్నించారు ప్రణవ్.కనీసం ఉప ఎన్నికల సమయంలో స్వయంగా హరీష్ రావు ఇచ్చిన ప్రొసీడింగ్స్ వెనక్కి మళ్ళాయనీ,ఆనాడు పదేళ్లు ఉండి చేయలేదు ఇప్పుడు గెలిపిస్తే చేస్తామని ప్రజలను మభ్యపెట్టే మాటలు మానుకోవాలని హరీష్ రావుకు సూచించారు.కౌశిక్ రెడ్డి మాయలో పడి హరీష్ రావు కూడా అబద్ధాలు మాట్లాడారని,హుజురాబాద్ ప్రజలు చైతన్యవంతులనీ అన్ని గమనిస్తున్నారని అన్నారు.

గోపాల్ నగర్‌కు సీసీ కెమెరాల విరాళం

కంబాల గాయత్రి జన్మదినం సందర్భంగా హరికృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమం -- రూ.50 వేల విలువైన 8 సీసీ కెమెరాలు గ్రామ పంచాయతీకి అందజేత

తాండూర్‌నీలగిరి వార్త

జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమంగా నిర్వహిస్తూ హరికృష్ణ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి సమాజ సేవలో తన ప్రత్యేకతను చాటుకుంది. ట్రస్ట్ ఆధ్వర్యంలో కంబాల గాయత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని తాండూర్ మండలం గోపాల్ నగర్ గ్రామ పంచాయతీకి రూ.50 వేల విలువైన ఎనిమిది సీసీ కెమెరాలను విరాళంగా అందజేశారు. గ్రామంలో భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కెమెరాలను అందజేసినట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కంబాల నరసయ్య మాట్లాడుతూ, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం హరికృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్య, వైద్యం, సామాజిక సేవతో పాటు గ్రామాల అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాల్లో ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుందని చెప్పారు. గ్రామ భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో ఉఎకెమెరాలను అందించిన హరికృష్ణ చారిటబుల్ ట్రస్ట్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జన్మదిన వేడుకలను ఆడంబరాలకు దూరంగా ఉంచి ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కెమెరాల ఏర్పాటు ద్వారా గ్రామంలో నిఘా వ్యవస్థ బలోపేతమై ప్రజల భద్రతకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన శంకర్,గ్రామ ఉప సర్పంచ్ సునీత రామ్మోహన్, వార్డు సభ్యుడు కంబాల బాలయ్య, కంబాల తిరుపతి, గాజుల రమేష్, కంబాల శంకర్‌తో పాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాస శివరాత్రి, శని త్రయోదశి సందర్భంగా శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో శనివారం మాస శివరాత్రి, శని త్రయోదశి, వేసవి సెలవులు, రెండో శనివారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయానికి చేరుకున్న భక్తులు శ్రీ భీమేశ్వర స్వామివారికి కోడెమొక్కులు, తలనీలాల సమర్పణ, అభిషేకాలు, అన్నపూజ, నిత్య కళ్యాణం, చండీ హోమం, కుంకుమ పూజ, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, లింగార్చనలతో పాటు వివిధ పూజా కార్యక్రమాలలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు.శని త్రయోదశి సందర్భంగా భక్తులు స్వామివారికి నువ్వుల నూనె, పాలు, పవిత్ర జలాలతో అభిషేకాలు నిర్వహించి, నవధాన్యాలు, నల్ల వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే నవగ్రహాలు మరియు శనేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని నవగ్రహాలకు ప్రతీకగా భావించే తొమ్మిది చెట్లకు ప్రదక్షిణలు చేసి, శ్రీ ఆంజనేయ స్వామివారికి 11 ప్రదక్షిణలు నిర్వహించి, తిరిగి శ్రీ భీమేశ్వర స్వామివారికి అభిషేకాలు సమర్పించారు.అనంతరం భక్తులు ఆలయ అనుబంధ దేవత అయిన శ్రీ బద్దిపోచమ్మ అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అధికారులకు తగిన సూచనలు చేస్తూ దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు.మాస శివరాత్రి ప్రత్యేక కార్యక్రమాలుమాస శివరాత్రి సందర్భంగా ఉదయం శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు నిర్వహించనున్నారు. సాయంత్రం మహా లింగార్చన కార్యక్రమం వైభవంగా జరగనుంది. రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా ఆలయ అర్చకులు, వేద పండితులు సాయంత్ర వేళ ఏకాంతంగా 365 జ్యోతులు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.మాస శివరాత్రి ప్రాముఖ్యతప్రతి నెల కృష్ణ పక్ష చతుర్దశి తిథిని మాస శివరాత్రిగా ఆచరిస్తారు. ఈ రోజు పరమశివునికి అత్యంత ప్రీతికరమైనదిగా భావిస్తారు. మాస శివరాత్రి రోజున ఉపవాసం ఉండి శివనామస్మరణ, రుద్రాభిషేకం, లింగార్చన, జాగరణ చేయడం ద్వారా పాప విమోచనం కలిగి ఆయురారోగ్యాలు,



ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని శైవ సంప్రదాయం చెబుతోంది.శని త్రయోదశి ప్రాముఖ్యతశనివారం రోజున త్రయోదశి తిథి కలిసివచ్చిన రోజును శని త్రయోదశిగా పిలుస్తారు. ఈ రోజు పరమశివుడిని ఆరాధించడం, శనేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం అత్యంత శుభప్రదంగా భావిస్తారు. నువ్వుల నూనెతో దీపారాధన చేయడం, పాలు మరియు జలాలతో అభిషేకం చేయించడం, నవధాన్యాలు, నల్ల వస్త్రాలు సమర్పించడం ద్వారా శని దోషాలు, గ్రహపీడలు తొలగి శుభఫలితాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. అలాగే నవగ్రహాలకు పూజలు చేయడం, నవగ్రహాలకు ప్రతీకగా భావించే తొమ్మిది చెట్లకు ప్రదక్షిణలు చేయడం, శ్రీ ఆంజనేయ స్వామివారికి 11 ప్రదక్షిణలు చేయడం ద్వారా సకల శుభాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలుగుతాయని పురాణాలు పేర్కొంటున్నాయి. ఈ కారణంగా శని త్రయోదశి రోజున శివాలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

ఎల్.ఎమ్.డి జడ్పీ హైస్కూల్‌లో స్వచ్ఛ పాఠశాల...

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి

తిమ్మాపూర్ లో దేశాభివృద్ధి, సేవా స్వచ్ఛత దిశగా భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాసేవలో 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా , కరీంనగర్ పార్లమెంటు సభ్యులు , కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు శనివారం స్థానిక ఎల్.ఎమ్.డి కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు 'స్వచ్ఛ పాఠశాల' కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చనే ఉద్దేశంతో బిజెపి శ్రేణులు శ్రమదానాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు పరిసరాలను శుభ్రం చేసి, పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ఊడ్చి వేసారు.కేవలం ప్రభుత్వాలపైనే ఆధారపడకుండా, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా శ్రమదానం చేయాలని వారుపిలుపునిచ్చారు .విద్యార్థులు చదువుకునే విద్యాసంస్థలు దేవాలయాలతో సమానం అని. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే విద్యార్థులకు ఏకాగ్రత, మంచి ఆరోగ్యం సిద్ధిస్తాయనీ ,రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని బిజెపి నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా చెప్పారు. ఈ ప్రోగ్రాం లో బీజేవైఎం నాయకులు దురిశెట్టి అజయ్, కుంట మల్ల ప్రేమ్ చంద్, చిందం అంజి, బూడిద శివ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ నియోజకవర్గ కార్యకర్తల సమ్మేళనంలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

పార్టీ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, సభ్యత్వ నమోదు ఇంచార్జి ప్రవీణ్, తుల ఉమా... కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఒకే ఒక్కడు కేసీఆర్ ఆనాడు బయటకు వచ్చాడు అందరినీ కలుపుకొని తెలంగాణ రాష్ట్రన్నీ సాధించుకున్నాం.. రేవంత్ ది.. నోరా, మోర నూరు రోజుల్లో 6 గ్యారెంటీలు అమలు చేయపోయే భారతదేశంలో 13 సార్లు జరిగింది... అప్పుడు వేములవాడ లేదు. 2002, 2025 సంవత్సరాల ఓటర్ లిస్ట్ తీసుకొని పక్కపక్కన పెట్టి ఫ్యామిలీ మ్యాపింగ్ చేస్తారు.... జూన్ 25, నుంచి జూలై 25 లోపే కంప్లీట్ చేస్తారు....ఇంటింటికి అధికారులు వచ్చి, చనిపోయిన వల్ల ఓటు తొలగిస్తారు. రెండు చోట్ల ఓటు ఉంటే కూడా తొలగిస్తారు బీఆర్ఎస్ బూత్ కార్యకర్తలు ప్రతి ఇల్లు తిరిగి, పరిశీలించాలి. ఉన్న వాళ్ళ ఓట్లు తొలగించకుండా చూడాలి.. వేములవాడ నియోజకవర్గంలో చల్మెడ లక్ష్మీనరసింహారావు గెలవాలంటే బూత్ కార్యకర్తలు మన ఓట్లు పోకుండా చూడాలివేములవాడ లో పక్కా... చల్మెడ లక్ష్మీనరసింహారావు గెలుస్తుండు.. కానీ = లో ప్రతి ఒక్కరు ఓట్ల పరిశీలన చేయాలి.. వ్యవసాయం, విద్యా, వైద్యం లో.. రేవంత్ సర్కారు ప్రజలను ఎలా మోసం చేసిందనే అంశం పై పార్టీ సమావేశాలు ఏర్పాటు చేయనుంది.. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వాలు కూడా త్వరలో చేయబోతున్నాం..రేవంత్ ది.. నోరా, మోర నూరు రోజుల్లో 6 గ్యారెంటీలు అమలు చేయపోయే.... రేవంత్ నువ్వు చేసింది ఏది... రైతు బంధు, బంద్ చేసి.. రాహుల్ బంధు తెచ్చింది.... అభివృద్ధి చేయడం చేతకాక, కేసీఆర్ పై ఏడుస్తుండు. కేసీఆర్ వచ్చాక 200 పెన్షన్ 2000 చేసిండు... కార్యకర్తలు, పని చేయాలి. చల్మెడ ను గెలిపించాలి. వేములవాడ పై ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రతి కార్యకర్తల దగ్గరికి నేనే స్వయంగా వెళ్తా... తెలంగాణ లో బీఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకి వస్తుంది.. భయపడకండి.. కార్యకర్తల మీద కేసులు పెడితే పెట్టని, పీకేది ఏమి లేదు.. భయపడకండి మీ వెనుక నేను , చల్మెడ లక్ష్మీనరసింహారావు ఉన్నాం..... సోషల్ మీడియాను బాగా వాడండి. యూత్ ఎక్కువగా సోషల్ మీడియా ఫాలో అవుతున్నారు. సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రశ్నిస్తూ. ప్రజల్లోకి తీసుకెళ్లాలి తెలిపారు.

స్వచ్ఛ పాఠశాలగా కుసుమ రామయ్య జడ్పీహెచ్ఎస్

నీలగిరి వార్త ప్రతినిధి

స్వయంగా క్లాస్‌రూంలను శుభ్రం చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలనా స్ఫూర్తితో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గవ్యాప్తంగా "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఇందులో భాగంగా శనివారం ఉదయం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కేంద్రమంత్రి బండి సంజయ్ స్వయంగా సందర్శించారు. ఒక సాధారణ కార్యకర్తలా మారి, చేత చీపురు పట్టి, పైపుతో నీళ్లు చల్లుతూ తరగతి గదులను అద్దంలా శుభ్రం చేశారు. బెంచీల కింద దుమ్ము, ధూళి లేకుండా ప్రతి మూలనూ క్లీన్ చేసి ఆదర్శంగా నిలిచారు. బండి సంజయ్ పిలుపుతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను శుభ్రం చేసేందుకు బీజేపీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. సొంతంగా బకెట్లు, చీపుర్లు, మగ్గులు తెచ్చుకుని పాఠశాల ఆవరణలను పరిశుభ్రం చేశారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ... రాజకీయాలకు అతీతంగా మన పాఠశాలలను మనం కాపాడుకోవాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని, దీనికి ప్రజల నుండి అద్భుతమైన స్పందన లభిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేసిన ఆయన, ఈ ఏడాది కూడా ప్రభుత్వ స్కూళ్లలో పదో తరగతి చదివే విద్యార్థులందరికీ తన సొంత వేతనం నుండి పరీక్ష ఫీజులు చెల్లిస్తానని హామీ ఇచ్చారు. అలాగే టెన్త్ విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లు అందిస్తామని కీలక ప్రకటన చేశారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు ఎల్లుండి (సోమవారం) గ్రామాలు, మండలాల వారీగా భారీ ర్యాలీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. త్వరలోనే ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలపై సమీక్ష నిర్వహించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో తిప్పాపురంలో బోరుబావి పూజా కార్యక్రమం.

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎంపీ నిధుల నుండి మంజూరు బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎంపీ నిధుల నుండి మంజూరు చేయబడిన బోరు బావికి బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ కౌన్సిలర్ మైలారం శ్రీనివాస్ కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడలోని నీటి ఎద్దడిని ఎంపీ దృష్టికి తీసుకుపోయిన వెంటనే పట్టణం లో 8 బోర్లు వేయిశీచడానికి ఆదేశాలు జారీచేసి వెంటనే బోర్ బండి పంపించడం జరిగింది అన్నారు ఈ వారం రోజుల్లో ఈ 8 బోర్లకు మోటార్లు కూడా బిగించి ప్రజలకు అందుబాటులకు తీసుకువస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి వివేక్ రెడ్డి నేరెళ్ల సాయి జగన్నాథశీ శ్రీనివాస్ కిరణ్ మొక్సిత్ శివ సాయి మల్లేశం 7వ మరియు 8వ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ప్రముఖ పాత్రికేయునికి రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలో కీలక బాధ్యతలు

అమరావతి లక్ష్మీనారాయణకు, కైలాస్ శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపిన రాజలింగం గుప్త

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ప్రముఖ వ్యాపారవేత్త సీనియర్ పాత్రికేయులు గత దశాబ్దాలుగా ఉమ్మడి జిల్లాలో కీలక వార్తాపత్రికల్లో పని చేసిన సీనియర్ రిపోర్టర్ రాజలింగం గుప్తా కు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర మీడియా విభాగం కార్యదర్శిగా నియమింపబడడం జరిగింది. ఈ సందర్భంగా రాజలింగం గుప్తా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావుకు, రాష్ట్ర అధ్యక్షుడు అమరావతి లక్ష్మీనారాయణ పలువురికి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.